సంపుటి 32 సంచిక 112 నవంబర్ 2018

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



## విషయ సూచిక


సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి........ 2

సెక్రెటరీ రిపోర్ట్ – రమేష్ మన్నె........ 3


## శీర్షికలు


సాయితో సాయి బా.ని.స. – త్యాగరాజు ఆత్రేయపురపు ........ 7

దీపారాధన ప్రాముఖ్యత........ 10

జగద్గురువులు – మధు మద్దాలి........ 12

మైక్రోపేవోపాఖ్యానం - చిట్టెన్ రాజు వంగూరి........19

తెలుగు వ్యాకరణం – కట్టుపల్లి ప్రసాద్........ 25

వైద్య జ్యోతిష్యం - పి.వి.ఎల్.కె. ప్రసాద్ ........ 33

ఢమాల్ ఝుమాల్  - పెయ్యేటి రంగారావు........ 43

న్యాయపోరాటం - పెయ్యేటి శ్రీదేవి........ 47

తెలుగుబడి - మల్లికార్జునరావు రాచకొండ........ 53

బతుకమ్మ  - శంకర్ చలమల్ల........ 57

ఇంఫీరియారిటి టొ సెల్ఫ్ కాన్ ఫిడెన్స్ - అమరనాథ్ జగర్లపూడి........ 59

మెజెస్టిక్ ఈవెంట్ గిరిధర్ తిరుమలై........ 63

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

నవంబర్ సిడ్నీ వారి తెలుగు మాసపత్రిక వాహిని ఎన్నో విశేషాలతో మీ ముందుకు వచ్చేసింది.

గత అక్టోబర్ మాసంలో తెలుగు అసోసియేషన్ నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టింది. కమిటీ నూతన కార్యవర్గానికి అభినందనలు. శ్రీ సతీష్ వరదరాజుగారి నేతృత్వంలో కమిటీ సభ్యులు దీపావళి సంబరాలు నవంబర్ 10వ తేదీన ఘనంగా జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు.

తెలుగు భాషా సాహిత్యాల పురోగతికి విశేష కృషి చేస్తున్న వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, ఆస్ట్రేలియా తెలుగు సంఘం, మెల్బోర్న్ లోక్ నాయక్ ఫౌండేషన్, విశాఖపట్నం సంయుక్తంగా నిర్వహిస్తున్న 6వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు మెల్ బోర్న్ లో ఈ నెల 3, 4 తేదీలలో జరుగుతున్నాయి. దీనికై ప్రముఖ సాహిత్యవేత్తలు శ్రీ వంగూరి చిట్టెన్ రాజుగారు, శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు ఆస్ట్రేలియా వస్తున్నారు. వారు మన దీపావళి సంబరాలకు ముఖ్య అతిధులుగా రాబోతున్నారు. వీరితోపాటు ఇంకా గాయకులు, కళాకారులు వస్తున్నారు. వారి వివరాలకోసం ముందు పేజీలు తిరగేయండి. వాహిని ముఖచిత్రం తెలుగింటి అతివ శ్రీవడ్డాది పాపయ్య గారి కళాత్మక చిత్రం.

ఈ నెల 7వ తేదీ మన భారతీయులందరు అనందంగా జరుపుకునే దీపావళి పండుగ. వాహిని పాఠకులకు, ప్రకటనదారులకు దీపావళి శుభాకాంక్షలు.

ఎప్పటిలాగే వాహిని మాసపత్రిక అందరికీ విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచటానికి మీముందుకు తీసుకువచ్చాము. ఆలస్యం చేయకుండా పూర్తిగా చదివేయండి.

ఈ వాహిని మాసపత్రిక మీకందరికీ ఆనందాన్ని పంచగలదని ఆశిస్తూ

ఇట్లు
మీ శ్రేయోభిలాషి,
విజయమాధవి గొల్లపూడి
0438293687
vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: రమేష్ మన్నె
0401 507 409


ట్రేసరర్:మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: నరసింహరావు పెద్దాడ
0456 226 000


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032


## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546



సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్



శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the October edition of Secretary Report.

Annual General Meeting (AGM) was held on 7th October 2018 and the new executive committee for 2018 -19 was elected. Newly elected executive members are as below

| | |
|---|---|
| **President** | Sateesh Babu Varada Raju |
| **Vice President** | Madhusudan Reddy Byreddy |
| **Secretary** | Ramesh Manne |
| **Treasurer** | Murthy Voleti |
| **Executive Member** | Narasimha Rao Peddada |
| **Executive Member** | Mohan Kumar Parasu |
| **Executive Member** | Hari Babu Kulluri |

The new Executive Committee (EC) is tirelessly working on our 26th Deepavali celebrations. This year Deepavali celebrations will be held on 10th November 2018 at Bahai Centre, 107 Derby Street, Silverwater.

Overseas and talented local artists, guests are participating in this event. This year, well known Telugu and Hindi literate and head of Loknayak Foundation, Padmabhushan Dr.Yarlagadda Laksmiprasad garu and Telugu language lover, writer and founder of Vanguri foundation, Hasya Bramha of America Dr. Vanguri Chittenraju garu are blessing our event as chief guests. Well known singers Vijayalaksmi Bhuvanagiri and Praveen Kumar Koppolu are going to mesmerise us with their beautiful songs.

EC and all sub-committees are cordially inviting you and your families to this Deepavali celebration.



Upcoming Activities:

**Deepavali 2018:** 10th November 2018, Saturday from 5pm to 10pm.

Venue: Bahai Centre, 107 Derby Street, Silverwater.

Please book your tickets by following the below link or by contacting any EC members.

https://www.eventbrite.com.au/e/deepavali-sambaralu-2018-tickets-51627797131?utm_term=eventurl_text

We wish you all Happy Deepavali and festive season.

Best Regards,

Ramesh Manne

Secretary, Sydney Telugu Association

Sydney Telugu Association AGM Event:





❖❖❖❖❖




❖❖❖❖❖

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India


❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖


kalabharathi performing arts
vempatì narthanam
an exposition of Kuchipudi dance choreographies
Maharajah Swathi Thirunal
Sri Narayana Theertha
Sri Ravishankar Vempati
Gopalakrishna Bharathiya
and other musical maestros….
November 17th 2018 | 5pm
The Independent Theatre | $39, $117
(2adults + 2kids) & Kids under 2yr—Free
Book online
www.kalabharathiperformingarts.com
or contact 0405-445-662 (especially family tickets)

**అనువాదం శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్**




సాయి బానిస అనగా సాయి బాధ్యతలు నిర్వర్తించే సన్యాసి అని అర్థం.

సాయి ఆపదలో ఉన్న తన భక్తుల పిలుపుకు వెంటనే స్పందిస్తారని మనకందరకూ తెలుసు. బాలారాం మానకర్ మఛ్చింద్రఘర్ లో ధ్యానము చేసుకున్న తరువాత దాదర్ లోని తన ఇంటికి బయలుదేరాడు. పూనే రైల్వే స్టేషన్ కి చేరుకుని దాదర్ కు వెళ్ళే రైలు కోసం ఎదురు చూడ సాగాడు. రైలు టిక్కట్టు కొనడానికి ప్రయత్నించినా విపరీతమైన జనసమూహంలో టిక్కట్టు కొనలేకపోయాడు. మానసిక ఆందోళనతో తాను తన ఇంటికి వెళ్ళలేనని బాధపడసాగాడు. తనను ఆ కష్టాన్నుండి గట్టెక్కించమని సాయిని వేడుకున్నాడు. మరుక్షణమే సాయి ఒక పల్లెటూరివాని రూపములో ప్రత్యక్షమై తన వద్ద దాదరు వరకూ టిక్కట్టు ఉన్నదని కొన్ని కారణాంతరాలవల్ల తను ప్రయాణం చేయలేకపోతున్నానని చెప్పి ఆ టిక్కట్టునతని చేతిలో పెట్టాడు. మాన్ కరుకు ఏమి జరిగిందో తెలుసుకునేలోపల ఆ అపరిచిత వ్యక్తి జన సందోహంలో మాయమయిపోయాడు. ఆ పల్లెటురివాడిచ్చిన టిక్కట్టుతో మాన్ కర్ తన ఇంటికి క్షేమంగా చేరుకున్నాడు. ఇది సాయి సచ్చరిత్ర 31 వ అధ్యాయంలో వివరింపబడింది.

సరిగా నాకు కూడా యిటువంటి అనుభవమే కలిగింది. సాయి భక్తులందరితోనూ దానిని నేనిప్పుడు పంచుకోదలిచాను. 1991 వ సంవత్సరంలో గోదావరీ నది పుష్కరాలకు వెళ్ళి రాజమండ్రీ రైల్వే స్టేషన్లో సికందరాబాదు రైలు కోసం నిరీక్షిస్తున్నాను. మన భారత దేశంలోని అన్ని నదులకు 12 సంవత్సరాలకు ఒకసారి ఇటువంటి పుష్కరాలు జరుగుతాయి. రాజమండ్రీ రైల్వేస్టేషన్లో నా బంధువు ఒకరు నాకు ఒక పెట్టెను ఇచ్చి దానిని సికందరాబాదులోని తన బంధువుల ఇంటికి చేర్చమని కోరాడు. నేను ఈ పని చేయటానికి అంగీకరించాను. రైలు మరునాడు ఉదయము ఏడు గంటలకు సికందరాబాదు స్టేషనుకు చేరుకుంది. నేను కూలివాని సహాయంతో ఆ పెట్టెను తీసుకుని స్టేషను బయటికి వెళ్ళడానికి గేటు దగ్గిరకు వచ్చినప్పుడు అక్కడ టిక్కట్టు కలెక్టరు నన్ను ఆపి ఆ పెట్టె 30 కిలోలకన్న ఎక్కువ బరువు ఉండునని, దానిని తూకము వేయవలెనని ఆదేశించాడు. నా దగ్గిరున్న సంచీ మరియు ఆ పెట్టెను తూకము వేయగా 39 కిలోల బరువుంది. ఆ అదనపు బరువుకు 150 రూపాయలు అపరాధ రుసుము చెల్లించవలెనని

ఆజ్ఞాపించాడు. ఆ సమయములో నా వద్ద 20 రూపాయలు మాత్రమె ఉంది. నేను ఆ టిక్కట్టు కలెక్టరును ఎంత ప్రాధేయ పడినా అతను నన్ను గేటు బయటకు వెళ్ళడానికి అంగీకరించలేదు. తోటి ప్రయాణీకులందరూ నన్ను ఒక దొంగగా భావించి పలు రకములైన వ్యాఖానాలు చేయసాగారు. అటువంటి ఆపద సమయములో నేను మనసారా శ్రీసాయిని ప్రార్థించి ఈ కష్టమునుండి గట్టెక్కించమని వేడుకున్నాను. ఆ సమయంలో ఆ టిక్కట్టు కలెక్టరు యొక్క పైఅధికారి అటువైపు వచ్చి నా భుజముపై చెయ్యి వేసి దగ్గిరలో ఉన్న ఫ్రిడ్జ్ లో నించి ఒక గ్లాసు మంచినీరు ఇచ్చి ఈ పెట్టి నీది కాదన్న విషయం నాకు తెలుసు. నీవు ఆందోళన చెందవలదు అని చెప్పి ఆ టిక్కట్టు కలెక్టరుతో ఏదో మాట్లాడి గేటు బయట వరకు వచ్చి నన్ను యింటికి వెళ్ళమని చిరునవ్వుతో చెపాడు. ఆ క్షణములో నా సాయినాధులవారే ఈ టిక్కట్టు కలెక్టరు పై అధికారి రూపములో వచ్చి నన్ను ఆ కష్టమునుండి రక్షించి నన్ను ఆశీర్వదించారనే భావన కలిగింది. నన్ను ఈ విధంగా రక్షించిన ఆ పెద్ద ఆఫీసరు నా సాయి తప్ప మరెవరు? చేతులు జోడించి సాయికి మనస్ఫూర్తిగా నమస్కరించాను.

(ఇంకా ఉన్నాయి)

(సర్వం శ్రీసాయినాధార్పణమస్తు)

జై సాయిరామ్

❖❖❖❖❖

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

❖❖❖❖❖









శ్రీ షిర్డీ సాయి శతాబ్ది ఉత్సవాలు సిడ్నీ లో చాలా ఘనంగా జరిగాయి. అక్టోబర్ 1 వ తారీకు 2017 సంవత్సరంతో ప్రారంభమైన బాబా చిత్రయాత్ర గత అక్టోబర్ 2018 విజయదశమినాడు ముగిసాయి. ఈ చిత్రయాత్ర లో బాబా మూర్తి పటాలు రెండు 158 భక్తుల గృహాలలో ఏతెంచాయి. సిడ్నీ నగరమంతా షిర్డీబాబా మయమై భక్తులంతా బాబా ఆరతులు, భజనలతో భక్తిపారవశ్యంలో పరవశమైనారు. ఇంత చక్కని మహత్ కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ అబ్బినేని రామభద్రరావు గారు, శ్రీమతి రమ బాలె గారు ఎంతైన అభినందనీయులు. బాబా చిత్రయాత్ర లో భజనలు, నామజపాలతో వేడుకలు జరుపుటలో శ్రీ మధు బైరెడ్డి గారు, శ్రీ వెంకట్ తల్లాప్రగడ గారు అందిస్తున్న వాయిద్యసహకారం ప్రసంశనీయం.

భక్తులు, వాలంటీర్లు సమిష్టిగా పరస్పర సహకారంతో దిగ్విజయంగా బాబా శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవటం ముదావహం.

# దీపారాధన ప్రాముఖ్యత



దీపం జ్యోతిః పరబ్రహ్మ దీపంజ్యోతిః నమో నమః
దీపేన హరతేపాపం దీప దేవి నమో నమః

దీపం పర బ్రహ్మ స్వరూపం. పరాయణత్వం కలిగింద్రై. పాప ప్రక్షాళన చేయును. మన ఇంట సిరులు ఇచేది దీపజ్యోతియే ! అట్టి దీపదేవికి నమస్కరిస్తున్నాను.

దీపం జ్ఞానానికి చిహ్నం. నిర్లక్ష్యమన్న చీకటిని పారదోలే దివ్యజ్యోతి. ప్రతి ఇంట్లోనూ దేవుని ముందు ఉదయం, సాయంసంధ్యవేళ ఒకటి, రెండుసార్లు దీపారాధన చేయడం హిందూవుల ఆచారం. ఇళ్ళల్లో ఎప్పుడూ దీపం వెలుగుతూనే ఉంటుంది. దీనిని "అఖండ" దీపం అంటాము. అన్ని పవిత్ర సందర్భాలలోనూ జ్యోతి వెలిగించి ప్రారంభించే సంప్రదాయం మనకు ఉంది. దీప కాంతి చీకటిని పారదోలినట్లే, జ్ఞానం నిర్లక్ష్య ధోరణిని నిర్మూలిస్తుందంటున్నారు పెద్దలు. అందుకే అన్ని రూపాల్లోని సంపద అయిన గొప్ప జ్ఞానాన్ని సముపార్జించుకోవడం కోసం, అన్ని పవిత్ర సందర్భాలలోనూ మన ఆలోచనలకు, చర్యలకు సాక్ష్యంగా జ్యోతి వెలిగిస్తాము. సంప్రదాయబద్ధంగా వెలిగించే నూనే దీపానికి ఆధ్యాత్మిక గుర్తింపు ఎక్కువుగా ఉంటుంది. దీపపు కుందిలో పోసే నెయ్యి లెదా నూనె, వత్తి మనలోని కోరికలు, అహంభావ ధోరణులకు సంకేతం. భగవంతుని ముందు దీపం వెలిగించగానే మనలోని కోరికలు నెమ్మదిగా ఆవిరవుతూ, అహం కాలిపోతూ వుంటుందని అర్థం చేసుకోవాలి.రాతి యుగంలో రాతినే దీపపు సెమ్మెలుగా మలచి దీపారాధన చేసేవారు.అలాగే రకరకాల గుళ్ళల్లోనూ కూడ దీపారాధన కు ఉపయోగించేవారు. ఆ తరువాత మట్టి ప్రమిదలు వాడుకలోకి వచ్చేసాయి.ఆర్థికంగా ఉన్నవారు స్వర్ణదీపాలు, నవరత్నములు పొదిగిన దీపాల సెమ్మెలుగా మలచి దీపారాధన చేసేవారు.

దీపారాధనలు కొన్ని ప్రదేశాలలో వెలిగించడం వల్ల విశే షమైన ఫలితాలు ఇస్తాయి.

మనము ఇంట్లో చేసే నిత్య దీపారాధన ను "వృష్టి " దీపారాధన అంటారు. అంటే ఇంటికి వెలుగునిచ్చి, ఆ ఇంటిల్లిపాదికి ఐశ్వర్యసంపద కలిగించేది ....అలాగే దేవాలయాలలో చేసే దీపారధనకు దేవతల అనుగ్రహం కలుగుతుంది...విశే ష ఫలితాలు .తులసి కోట వద్ద చేసే దీపారాధనని " బృందావన" దీపారాధన అంటారు.

దేవుడికి ప్రత్యేకించి చూపించే దీపారాధనను "అర్చనా" దీపాలు అంటారు.

నిత్య పూజలలో ఉపయోగించే చిరుదీపాలను నిరంజన దీపాలంటారు.

గర్భగుడిలో వెలిగించే దీపాన్ని "నందా" దీపము అని అంటారు.

లక్ష్మిదేవి ఉన్న గర్భగుడిలో గుడిలో వెలిగించే దీపాన్ని "లక్ష్మి దీపం" అంటారు.

దేవాలయ ప్రాంగణంలోనున్న బలిపీఠం పై వెలిగించే దీపాన్ని ఆ దేవాలయ దృష్టి నివారణగా "బలిదీపం" అని అంటారు.ఆ సమీపాన ఉన్న ఎత్తైన స్థంభం పై వెలిగించిన దీపాన్ని "ఆకాశదీపం" అంటారు.

పంచాయతన దేవాలయాలలో దేవతలు శివుడు, విష్ణువు, అంబిక, గణపతి, ఆదిత్యుడు(సూర్యుడు) లున్న ఒక్కొక్క దేవత దగ్గర వెలిగించే దీపారధనకు వివిధ పేర్లు ఉన్నాయి. శైవరూపంలో నందిరూపంగా, నాగరూపంలో మేళవించిన దీపాలు కనిపిస్తాయి.

విష్ణువు వద్ద దీపకృతులు:శంఖు,చక్ర,గద,పద్మ"రూపాలు కనిపిస్తాయి.

ఏక ముఖం- మధ్యమం, ద్విముఖం - కుటుంబ ఐక్యత, త్రిముఖం-ఉత్తమ సంతాన సౌభాగ్యం, చతుర్ముఖం -పశుసంపద మరియు ధన సంపద, పంచముఖం సిరిసంపదుల వృద్ధి ఫలితములు ఉండును.

అలాగే మట్టి, వెండి పంచలోహాదుల ప్రమిదలు దీపారాధనకు వాడటం శ్రేష్టం.

వెండి కుందులు అగ్రస్థానం . పంచ లోహపు కుందులు ద్వితీయ స్థానం.

దీపారాధన చేసేటప్పుడు ప్రమిదల క్రింద చిన్న పళ్ళెము పెట్టడం శ్రేష్టం. మట్టి ప్రమిదలో దీపారాధన చేస్తే, ఆ ప్రమిద క్రింద మరో ప్రమిద పెట్టాలి.

ఇంట్లో నిత్య దీపారాధన సంధ్యా సమయాలలో తప్పనిసరిగా చెయ్యాలి. నిత్యం శుభఫలితాలను ఇస్తూ, దుష్ట శక్తులు నశిస్తాయి. ఆ ఇంటా అందరు క్షేమముగా ఉంటారు.

దీపం వెలిగించడానికి ఒక వత్తి ఉపయోగించరాదు. ఒక వత్తి దీపం మనిషి అచేతనమైనప్పుడు వారి ముందు వెలిగిస్తారు. అంటే జీవుడు పరమాత్మలో కలిశాడని అర్ధం. దీపారాధనకు స్త్రీలు ప్రమిదలు ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదు. అగ్గిపుల్లతో దీపం వెలిగించారాదు. అగరబత్తీల ద్వారా వెలిగించవచ్చు. దీపం కొండెక్కితే "ఓమ్ నమః శివాయ" అని 108 సార్లు జపించి దీపం వెలిగించాలి. ఇలా చేయడం వల్ల ఎలాంటి కీడు జరగదు.

దీపారాధన తర్వాత మూడు చోట్ల కుంకుమ పెట్టి అక్షితలు వేస్తే మంచిది. సూర్యాస్తమయం నుంచి సూర్యోదయందాకా, దీపమున్న ఇంటిలో, దారిద్ర్యముండదు. దీపారాధన చేసేటప్పుడు ముందుగా నునె పోసి తర్వాత వత్తులు వేయాలి.

❖❖❖❖❖

# జగద్గురువులు

||సదాశివ సమారంభాం వ్యాస శంకర మాధ్యమం, అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం ||

||గురవే సర్వ లోకనం భిషజే భవరోగినాం, నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః||

||శ్రీ గురుభ్యోన్నమః||

- శ్రీ మధు మద్దాలి, సిడ్నీ

శ్రీ శంకరులు పద్మపాదుని శిష్యులతో భారతదేశ విజయయాత్రలో భాగంగా శ్రీశైలం చేరి భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి దర్శనం చేసుకుని శివానందలహరి స్తోత్రాన్ని రచించి, ఆస్తికులకు అనుగ్రహించారు. ఒకనాడు శంకరులు ఏకాంత ప్రదేశం లో ఉన్నప్పుడు కాపాలికుడు ఒకడు సాష్టాంగ వందనము ఆచరించి "స్వామి! మీరు దయామయులు, మీ దర్శన భాగ్యం కోసం వేచి ఉన్నాను, మీకు దేహాభిమానము లేదు మీరు అనుగ్రహిస్తే, మహా ప్రయోజనాన్ని పొంది భైరవుని తృప్తి పరుస్తాను. నేను నా శరీరంతో కైలాసానికి వెళ్లాలనే కోరిక తో తీవ్రమైన తపస్సు చేయుచున్నానని, ఒక సర్వజ్ఞుడి శిరస్సు గాని, భూపతి శిరస్సు కానీ, అగ్నిలో హోమం చేస్తే నా కోరిక నెరవేరుతుందని పరమేశ్వరుడు సెలవిచ్చాడు. కాన మీరు సహకరిస్తే నా కోరిక తీరుతుంది". అది విన్న శంకరులు పరమ దయాగుణ సంపన్నులు కాబట్టి శిష్యులు లేని సమయము చెప్పి ఏకాంతంగా ఉన్నప్పుడు రమ్మన్నారు.

మరునాడు శంకరులు సమాధిన ఉండగా కాపాలికుడు శూలము పట్టుకుని విభూతి పెట్టుకుని మెడలో పుర్రెల పేరు వేసుకుని మద్యము స్వీకరించడం వలన ఎర్రని కండ్లతో శంకరుని దగ్గరకు వచ్చెను. శంకరుల కంఠాన్ని చేధించడానికి కాపాలికుడు ప్రయత్నిస్తుండగా పద్మపాదుని కి తెలిసి, క్రుద్ధుడై తన ఇష్ట దైవమైన నర్సింహస్వామి ని ప్రార్థించి పద్మపాదుడు నరసింహమూర్తిగా మారి కాపాలికుని పైబడి మహా గర్జన చేస్తూ చీల్చివేసెను. నరసింహమూర్తి చేసిన గర్జనలకు దూరముగా నున్న శిష్యులు వచ్చి చచ్చిపడి ఉన్న కాపాలికుని, ధ్యాననిష్ఠలో వున్న గురువులను, ఉగ్రమూర్తి గా ఉన్న పద్మపాదుని చూచి, ఆశ్చర్యచకితులై నిలబడియుండిరి. ఆ నరసింహ గర్జనలకు సమాధి భంగమైన శంకరభగవత్పాదులు కనులు తెరిచి చూసే సరికి ఎదురుగా భయంకరుడుగా నరసింహ అవతారము తో నున్న పద్మపాదుని చూచి ఆనందభాష్పాలతో నిలబడి శ్లోకములతో నరసింహస్వామిని స్తుతించి ప్రసన్నమగుమని ప్రార్థించెను.

పిమ్మట శంకర భగవత్పాదులవారు శిష్యులతో గోకర్ణం వెళ్లి పార్వతీ పరమేశ్వరులను దర్శించి అర్థనారీశ్వర స్తోత్రము చేసెను. తరువాత మూకాంబిక క్షేత్రమును దర్శించి శ్రీచక్ర షట్చక్ర మంత్రపూర్వకంగా ను మూకాంబికా దేవి ని స్తుతించి పూజించి శ్రీదేవి కృపకు పాత్రులయ్యారు. మూకాంబికా క్షేత్రము నుండి శ్రీబలి పురం అనే అగ్రహారమునకు వెళ్లిరి. అక్కడ ప్రభాకరుడు అనే ధనవంతుడైన, సంతోషము లేని, మూర్ఖుడు అయిన కుమారుడు గల బ్రాహ్మణుడు ఒకరు ఉండెను. ప్రభాకరుడు తన కుమారుడితో కలిసి శంకరులను దర్శించి ఆ బాలుడి గురించి వివరించెను. శ్రీ శంకరులు, "నీవు ఎవరవు?" అని అడుగగా ఆ బాలుడు నమస్కరించి మృదువైన పలుకులతో 12 శ్లోకాలలో పరమాత్మ తత్వాన్ని వివరించెను . శ్రీ శంకరులు వాని శిరస్సుపై చేయి ఉంచి వీడు జెడుడు వీని వలన నీకు ఏమీ ఉపయోగం లేదు, వీడు మా వెంట వస్తాడు అని చెప్పి, ఆ బాలునికి సన్యాసము ఇచ్చి, హస్తామలక అను నామధేయము ను అనుగ్రహించెను.

శ్రీ శంకరుల దెగ్గరకు నూతన వ్యక్తి ఒకరు వచ్చి శిష్యుడై, పరిచర్య చేస్తూ కావలసినవన్నీ సమకూరుస్తూ ఉండేవారు. ఒకనాడు బట్టలు ఉతకటానికి నదికి వెళ్లి తిరిగి రావడం ఆలస్యమైనది. అతనికోసం శంకరులు భాష్య ప్రవచనం మొదలు పెట్టకుండా ఆగారు. మిగిలిన శిష్యులు తొందరపడి భాష ప్రవచనానికి ముందు పఠించే శాంతి పాఠమును చదవటానికి సిద్ధపడ్డారు. ఎందుకంటే అతనికి మందబుద్ధి ఎన్నిసార్లు చదివినా పాఠములు అర్థం కావు అందుకని అందరూ అతనిని “గిరి” అని పిలిచేవారు. అతను ఉన్నా లేకపోయినా ఒకటే కదా అన్న భావనతో పాఠం మొదలు పెడదాం అనుకున్నారు. శంకరులు, “తొందరపడకండి ఆగండి గిరిని కూడా రానివ్వండి” అని అన్నారు. అప్పుడు పద్మపాదుడు, “గోడవలే జడుడైన వాని కోసం వేదాంతమును ఆపడం దేనికి అని గోడను చూపించెను”. పద్మపాదుని గర్వాన్ని పోగొట్టడానికి గాను గురు సేవా తత్పరుడైన తన శిష్యుని యందు కృపచేత శ్రీ శంకరులు తమ మనస్సులో ఆ శిష్యునికి పదునాలుగు విద్యలు వచ్చినట్టుగా సంకల్పించారు ఆ మహానుగ్రహము వలన అతడు సకల విద్యా విశారదుడు అయ్యను, అతడు నది నుంచి తోటకవృత్తి శ్లోకాలతో గురువుగారిని స్తుతిస్తూ సమీపించెను కాబట్టి అతనికి “తోటక” అనే నామకారణం చేశారు.  తోటకాచార్యులు అమృత వాక్యములు విని పద్మపాదులు ఆశ్చర్యపడి అతని పండితునిగా గుర్తించెను. శ్రీ శంకరులు శిష్యులు నలుగురు పద్మపాద, సురేశ్వర, హస్తామలక, తోటకులు నాలుగు పురుషార్థములుగా, నాలుగు వేదములుగా,  సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యములన్న, చతుర్విధ ముక్తులుగా బ్రహ్మ యొక్క చతుర్ముఖమూలుగా,  లోకము చేత స్తుతింపబడెను.

శ్రీ శంకరులు రచించిన సూత్ర భాష్యమునకు సురేశ్వరాచార్యుల వారిని వార్తికము రచింపమని ఆజ్ఞాపించెను. సురేశ్వరాచార్యులు గురువాజ్ఞ సంతోషించి ఉపక్రమించేను. కానీ ఇతర శిష్యులు కొంతమంది సురేశ్వరాచార్యులకు కలిగిన మహోన్నత స్థితిని చూసి ఓర్వలేక శ్రీ శంకరులు ఏకాంతముగా సమయమున “గురోత్తమా!, సురేశ్వరాచార్యులకు,  అనన్య సాధ్యమగు శారదా పీఠాధిపత్యమును నొసంగుటఏ కాక సూత్ర భాష్య వార్తిక రచనకు ఆజ్ఞని నొసంగియుంటిరి. సురేశ్వరాచార్యులు బుద్ధిపూర్వకముగా సన్యాసము స్వీకరించలేదు వాదనలో అపజయము వలన విధిలేక సన్యసించారు, మరియు గృహస్తు. సురేశ్వరాచార్యుల కంటే  బ్రహ్మ జ్ఞాన సంపన్నులై సమర్థులైన శిష్యులున్నారు. వారిని వార్తిక రచన చేయమనుట సబబు అని మా అభిప్రాయం, కానీ గురువులకు సబబు అనిపించినది చేయండి”, అని విన్నవించిరి. రోజు కలసి ఉండే వారిలో బేధాభిప్రాయాలు రాకూడదని భావనతో శంకరులు, సురేశ్వరాచార్యుల ను పిలిచి, మిగతా శిష్యుల అభిప్రాయము చెప్పి వార్తిక రచన వదలి నైష్కర్మ్య సిద్ధి అను గ్రంథమును రచింపమని శాసించెను. పద్మపాదాచార్యులు సూత్ర భాష్యానికి గొప్ప టీకా రచించెను.



| | |
|---|---|
| చాంపేయ గౌరార్ధ శరీరకాయై<br>కర్పూర గౌరార్ధ శరీరకాయ<br>ధమిల్ల కాయైచ జటాధరాయ<br>నమశ్శివాయై చ నమశ్శివాయ | అంభోధర శ్యామల కుంతలాయై<br>తటిత్రభా తామ్ర జటధరాయ<br>నిరీశ్వరాయై నిఖిలేశ్వరాయ<br>నమశ్శివాయై చ నమశ్శివాయ |
| కస్తూరికా కుంకుమ చర్చితాయై<br>చితారజః పుంజ విచర్చితాయ<br>కృత స్మరాయై వికృత స్మరాయ<br>నమశ్శివాయై చ నమశ్శివాయ | ప్రపంచ సృష్ట్యున్ముఖ లాస్యకాయై<br>సమస్త సంహారక తాండవాయ<br>జగజ్జనన్యై జగదేక పిత్రే<br>నమశ్శివాయై చ నమశ్శివాయ |
| ఝణత్క్వణత్కంకణ నూపురాయై<br>పాదాబ్జ రాజత్ఫణి నూపురాయ<br>హేమాంగదాయై భుజగాంగదాయ<br>నమశ్శివాయై చ నమశ్శివాయ | ప్రదీప్త రత్నోజ్జ్వల కుండలాయై<br>స్ఫురన్మహా పన్నగ భూషణాయ<br>శివాన్వితాయై చ శివాన్వితాయ<br>నమశ్శివాయై చ నమశ్శివాయ |
| విశాల నీలోత్పల లోచనాయై<br>వికాసి పంకేరుహ లోచనాయ<br>సమేక్షణాయై విషమేక్షణాయ<br>నమశ్శివాయై చ నమశ్శివాయ | ఏతత్పఠే దష్టక నిష్టదం యో<br>భక్త్వా స మాన్యోభువి దీర్ఘ జీవీ<br>ప్రాప్నోతి సౌభాగ్య మనంతకాలం<br>భూయాత్సదా చాన్య సమస్త సిద్ధిః |
| మందార మాలా కవితాలకాయై<br>కపాల మాలాంకిత కంధరాయ<br>దివ్యాంబరాయై చ దిగంబరాయై<br>నమశ్శివాయై చ నమశ్శివాయ | |

||శ్రీ శ్రియాంబ సమేత శ్రియానంద నాథ పర్యంతాం వందే గురు పరంపరాం||

**జయ జయ శంకర హర హర శంకర**

**జయ జయ శంకర హర హర శంకర**

సశేషం......

❖❖❖❖❖


www.sydneytelugu.org
facebook.com/sydneytelugu
తెలుగు అసోసియేషన్ సిడ్నీ
(TELUGU ASSOCIATION INC., SYDNEY)
దీపావళి సంబరాలు 2018
Invites you all to
Diwali Sambaralu 2018
Venue: Sydney Bahai Centre, 107 Derby Street, Silverwater, Sydney
Telugu Association Sydney
Writer & Politician
Sri.Yarlagadda Lakshmi Prasad
Hasya Brahma
Sri.Chitten Raju Vanguri
Singer
Smt.VijayaLakshmi
Singer
Praveen Kumar
10th November
5P.M to 10P.M
Happy Diwali
Local talents participation and other cultural programs will follow
TICKETS
VVIP - $100
VIP - $50
Adult/Student - $25
Life member Adult - $20
Child(5-12Yrs) - $15
Life member family - $60( 2A + 2C)
Family - $70(2A + 2C)
Dinner Included
Tickets can be purchased online through eventbrite link from www.sydneytelugu.org
Please attend this fun filled event to Show your support to Telugu Community
CENTRAL EQUITY
Apex Dental Centre
VINS
TaxNET
SoftLabs
Rainbow Dental Practice
INDAUS IMMIGRATION
Swagath
Belhaven Manor
Belicious
lotus ginger
AVI
SAFE DEPOSIT BOXES
DSLRCREW
For Further Details & Tickets Contact: Madhu Byreddy 0425209397 || Ramesh Manne 0401507409 || Murthy Voleti 0402137475 || N Rao Peddada 0456226000 || Hari Kolluri 0425291032

సిడ్నీ దీపావళి సంబరాలు అంబరాన్ని తాకనున్నాయి. ఒకపక్క తెలుగు సాహితీలోకంలో సరస్వతీ పుత్రులు లోక్ నాయక్ ఫౌండేషన్ అధినేత శ్రీ యార్లగడ్డ లక్ష్మిప్రసాద్ గారు, వంగూరి ఫౌండేషన్ అధినేత వంగూరి చిట్టెన్ రాజుగారు తెనేలూరే తెలుగు పలుకులను మనకి పంచటానికి, ఇంకా మధురమైన రాగాలతో తెలుగు హృదయాలను మైమరపింపచేయటానికి విజయలక్ష్మిగారు, ప్రవీణ్ కుమార్ కొప్పోలు వీరే కాకుండా సాహితీవేత్తలు డా. వంశీ రామరాజు గారు, సాయి రాచకొండ గారు, మానవతావాది శ్రీ బాబు గోగినేని గారు, శేషు రాణి సిడ్నీ దీపావళి సంబరాలకు అతిధులుగా వేంచేస్తున్నారు.

## తెలుగు వెలుగులు

### శ్రీ యార్లగడ్డ లక్ష్మిప్రసాద్



6 వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు విచ్చేస్తున్న శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు లోక్ నాయక్ ఫౌండేషన్ ను స్థాపించారు. ప్రతి ఏట జనవరి 18 వ తేదీన గౌరవ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు గారు, మరియు హరివంశ్ బచ్చన్ గౌరవసూచకంగా సాహిత్య రంగంలో విశేషసేవలు అందించిన వ్యక్తులకు అవార్డ్ ప్రధానం చేస్తారు. ఈ అవార్డ్ విజేతలను శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారి పుట్టినరోజు అంటే నవంబర్ 24వ తేదీన ప్రకటింస్తారు.

తెలుగుకు ప్రాచీన భాష హోదా కోసం కృషి చేసేందుకు ప్రభుత్వం నియమించిన టాస్క్ఫోర్స్ సభ్యుడుగా, ప్రథమ, ద్వితీయ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వాహక సంఘ అధ్యక్షుడుగా, పలువురు ప్రసిద్ధుల రచనలు తెలుగులో అనువదించిన రచయితగా తెలుగు భాషను ప్రేమించే తెలుగు బిడ్డ.

యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు ఆంధ్ర విశ్వకళా పరిషత్ హిందీలో యం.ఎ. పట్టా పొంది, తెలుగు, హిందీ భాషలలో పి.హెచ్.డి. పట్టాలు సాధించారు. హిందీ భాష, సాహిత్యములలో విశేష కృషి చేసారు. పలు తెలుగు గ్రంథాలు హిందీలోకి అనువాదము చేశారు.

శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు రచించిన ద్రౌపదినవలకు 2009 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

తెలుగులో 32 పుస్తకాలు రచించారు ఆయన. రాజ్యసభ సభ్యునిగా (1996-2002) కూడా సేవలందించారు. సాహిత్యరంగానికి విశిష్టసేవలు అందించినందుకు ప్రతి సంవత్సరం ఇచ్చే, గురజాడ విశిష్ట పురస్కారం 2015 వ సంవత్సరానికి వీరికి బహుకరించారు. .

శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు అందుకున్న పురస్కారాలు, పదవులు

పద్మశ్రీ - 2003.

కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారము - 1992.

తానా Human Exellency Award - 2008

జాతీయ హిందీ అకాడెమి - విశిష్ట హిందీ సేవా సమ్మాన్ - 2009.

అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ హిందీ అకాడమీ

అధ్యక్షుడు,లోక్ నాయక్ ఫౌండేషన్

కేంద్ర సాహిత్య అకాడెమీ బహుమతి - ద్రౌపది నవల - 2009.

గురజాడ విశిష్ట పురస్కారం - 2015.

పద్మభూషణ్ - 2016 జనవరి

ఇటు మన మాతృభాషకు, అటు రాజభాషకు ఎనలేని సేవలు అందిస్తున్న మన తెలుగు తేజం శ్రీయార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారికి సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారు దీపావళి వేడుకలకు స్వాగతం పలుకుతున్నారు.

❖❖❖❖❖

## నవ్వుకు చిరునామా చిట్టెన్ రాజుగారు



వంగూరి ఫౌండేషన్ అధినేత శ్రీ వంగూరి చిట్టెన్ రాజు గారు అమెరికాలోని హ్యూస్టన్ నివాసి. తెలుగ్ సాహిత్యం, తెలుగు నాటకం అంటే ఎనలేని అభిమానం. హాస్యానికి మారు పేరు. నిజ జీవితంలో జరిగే సామాన్యమైన సంఘటనలను తనదైన సున్నితమైన హాస్య ధోరణిలో సాగే వారి రచనలు చదువరులకు గిలిగింతలు పెడతాయి అనడంలో సందేహం లేదు. వారు రాసిన నాటికలు అసలు ప్రశ్న, ఏడవలేక సన్యాసి ఇంకా మరెన్నో. శ్రీ వంగూరి చిట్టెన్ రాజు గారు వారి హాస్యపు గుళికలతో సిడ్నీ తెలుగువారికి సంతోషం పంచనున్నారు.వారి కలం నుంచి వెలువడిన ఇంకా అమెరికామెడీ కథలు సంపుటి నుంచి తెలుగు వాహిని పాఠకులకు ప్రత్యేకమైన కథానిక అందిస్తున్నాము.



ప్రముఖ గాయనీమణి విజయలక్ష్మిగారు తెలుగు దూరదర్శన్ లో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. లలితగీతాలు, తెలుగు, హిందీ సినీగీతాలు అద్భుతంగా ఆలపించటం ఆవిడ ప్రత్యేకత.మొదటిసారి మన ఆస్ట్రేలియా, సిడ్నీ నగరానికి తన మెలోడీలను మనకు పంచటానికి వచ్చేస్తున్నారు.

https://www.youtube.com/watch?v=c1EqtZJYD1Y




పాడుతా తీయగా విజేత, గాయకుడు, సూపర్ సింగర్ ఫైనలిస్ట్ ప్రవీణ్ కుమార్ కొప్పోలు రెండవసారి సిడ్నీ వస్తున్నారు. మన సిడ్నీ వాసులకి ప్రవీణ్ పద్యాలు, పాటలతో మరొకసారి మైమరపించటానికి దీపావళి సంబరాలకు వేంచేస్తున్నారు. ఈ మధ్యనే మన రాజధాని ఢిల్లీ రాష్ట్రపతి భవన్ లో తన గానంతో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారిని, రాజ్యసభ సభ్యులను అలరించారు. అసలు సిసలైన గంభీరమైన తెలుగుపద్యాలు ఆలపించడంలో ప్రవీణ్ కుమార్ మంచి పేరు పొందారు. సుస్వరాల బాలుగారి చేత కూడ మన్ననలు పొందారు.

https://www.youtube.com/watch?v=4jwXG7qTUiw

❖❖❖❖❖

# మైక్రోవేవోపాఖ్యానాం

- శ్రీ వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్




ఆ మధ్య ఉగాది నాడే... పొద్దున్నే... మా వంటింట్లోంచి కెవ్వు మని ఒక పొలి కేక వినిపించింది.

"ఏమా పొలికేక. ఏమి జరిగి ఉండనోపు" అని నేను కిచెన్ లోకి పరుగెట్టాను. మా ఆవిడ మా మైక్రోవేవ్ అవెన్ అనబడే కుంపటి వేపు నిస్సహాయంగా చూస్తూ, నన్ను చూడగానే, "చూడు.చూడు" అని నన్ను కూడా చూచుటకు ప్రోత్సహించింది. ఇవాళ ఆ పొయ్యికేమన్నా సరికొత్త అందాలు సంతరించుకున్నాయా" అని ఆ మాటే అనగానే, "నీ మొహం. మైక్రోవేవ్ కి మల్లెపూల సింగారాలేమీ లేవు. లోపల గుండ్రంగా తిరిగే ప్లేటు గుండ్రంగానూ, అడ్డంగా కూడా తిరగటం లేదు. లైటు వెలుగుట లేదు. పొయ్యిలో పిల్లి లేవడం లేదు" అని మా ఆవిడ సమస్య వివరించింది. అదేమిటంటే "పదేళ్ళనుంచి శుభ్రంగా పని చేస్తున్న ఈ ముద్దు మైక్రోవేవ్ ఇవాళ మొద్దు మొహం పెట్టి పనిచెయ్యడం మానేసింది".

"ఓస్, అంతేనా, ఆ మాత్రం దానికి అంత పొలికేక పెట్టావా?" అని కోప్పడబోయాను.

"మరేం చెయ్యమంటావ్? వారానికి సరిపడా వంట ఇప్పుడెలా చెయ్యడం? తల్చుకుంటే భయం వేసింది. భయం వేస్తే అరవకుండా లాహిరి, లాహిరిలో అని పాడుకుంటారా? అర్జంటుగా రిపేరు చేయించు." సమస్యకి పరిష్కారం చెప్పింది మా ఆవిడ.

వెంఠనే వీరోచితంగా రంగంలోకి దిగాను. ఈ మైక్రోవేవ్ తయారు చేసిన కంపెనీ పేరు జనరల్ ఎలెక్ట్రిక్ వారు. పదేళ్ళ క్రితం ఈ ఇల్లు కొనుక్కున్నప్పుడు స్పెషల్ గా ఈ బిల్ట్-ఇన్ తతంగం పెట్టించుకున్నాం. అంటే ఇది హాయిగా కౌంటర్ మీద పెట్టుకునే మోడల్ కాకుండా, గోడలో బిగించే యంత్రం అనమాట.

అప్పుడు వాళ్ళు ఇచ్చిన వంద పేజీల పుస్తకం ఇప్పుడు కష్టపడి వెతికి పైకి తీసేటప్పటికి గంట పట్టింది.

ఇక చదవండి తమాషా. ఈ తమాషాలో నాలుగు పాత్రలు, ఒక కంప్యూటరూ, ఫోనూ వగైరాలు ఉంటాయి. డైలాగులూ, ఏక్షన్ సీన్లూ ఏ పాత్రవో ఊహించుకోవడం తెలికే కాబట్టి అస్తమానూ పేర్లు రాయలేదు.

"ఈ పాటికి ముక్కల పులుసు అయిపోవును. ఇంకా రిపేరు వాడిని పిలవ లేదు"

ఆ వెధవ పుస్తకంలో ఇచ్చిన కష్టమర్ సర్వీస్ నెంబర్ పిలిచాను.

"మీరు డయల్ చేసిన నెంబరు ఎప్పుడో మారిపోయింది. దయచేసి సరి అయిన నెంబరు కనుక్కుని మళ్ళీ చెయ్యండి"

"ఏమంటారూ? గంటలో రాగలరా?"

"అది రాంగ్ నెంబరుట. ఉండు గూగుల్లో చూస్తాను" అని కొత్త నెంబరు కనుక్కోడానికి అరగంట పట్టింది.

"ఈ పాటికి దొండకాయలు స్టీమ్ అయి మెత్తపడిపోవును. నీ వెధవ కొలెస్ట్రాలు కాదు కానీ ప్రతీదీ ఉడకపెట్టడమే! చస్తున్నాం."

"హలో, ఇది జనరల్ ఎలెక్ట్రిక్ రిపేర్ సర్వీసేనా?"

"రిఫ్రిజిరేటర్ రిపేరుకి నాలుగు నొక్కండి.  వాషర్ డ్రైయర్ రిపేర్ కి ఐదు నొక్కండి. మైక్రోవేవ్ కి ఆరు నొక్కండి"

"గూడ్, ఆరు నొక్కమన్నాడు. నొక్కుతున్నాను"

"ధన్యవాదాలు. మీ అవెన్ బల్లమీద పెట్టుకునేదయితే ఏడు నొక్కండి. గోడలో పెట్టుకున్నదయితే యాభై నొక్కండి.

"నా తలకాయ మీద  పెట్టుకునేది. ఇదిగో యాభై నొక్కాను"

"ధన్యవాదాలు. గోడలో పెట్టుకునే మీ మైక్రోవేవ్ సీరియల్ నెంబరు చెప్పండి, లేదా నొక్కండి"

"చచ్చాం." ఇదిగో మహారాణీ, ఆ మైక్రోవేవ్ సీరియల్ నెంబర్ చూసిపెట్టు"

"నీ మొహం, ఎక్కడో గోడలో కదలకుండా బిగించేస్తే దాని సీరియల్ నెంబర్ ఎక్కడ కనపడుతుంది. ఏది ఇలా ఇయ్యి ఆ ఫోను, నేను వాడితో మాట్లాడతాను."

"వాడు కాదు. అది. కంప్యూటర్ అమ్మాయి"

"అయితే అలా సున్నా నొక్కుకుంటూ పో. ఎప్పటికో అప్పటికి ఎవరో బతికున్న అమ్మాయో, అబ్బాయో కనెక్ట్ అవుతారు. లేకపోతే అలా అన్ని నెంబర్లూ నొక్కుకుంటూ పోతే, కంది పప్పు ఉడకడానికి టైము చాలదు"

"అవును సుమా" అరడజను సున్నా నొక్కుళ్ళ తరవాత.

"జనరల్ ఎలెక్ట్రిక్ వారిని పిలిచినందుకు మా ధన్యవాదాలు. నా పేరు రాబర్ట్. నేను మీకు ఎలాంటి సహాయం చెయ్యగలను.?"

"రాబర్టా, నీ ఇంగ్లీషు వింటూంటే నీ పేరు ఏదో రామాంజనేయులా ఉంది కానీ  ఏ దేశం లో ఉన్నావు?

"క్షమించాలి. అది చెప్పకూడదు. నేను మీకు ఎలాంటి సహాయం చెయ్యగలను"

"సరేలే, మా ఇంట్లో ఉన్న మైక్రోవేవ్ అవెన్ లో మా ఆవిడ మామిడికాయ పప్పు చేద్దామనుకుంటే మీ అవెన్ పనిచెయ్యడం మానేసింది. అర్జంటుగా రిపేర్ మనిషిని పంపించగలరా?

"ఓ మామిడికాయ పప్పా?" హఠాత్తుగా అవతలి వాడి అసంకల్పిత స్పందన. వేంఠనే నాలిక కొరుక్కున్న ధ్వని.

"పరవా లేదు లే. ఎక్కడో అమలాపురం బేక్ ఆఫీస్ సర్వీస్ సెంటర్ లో ఉన్నట్టున్నావు. ఎవరికీ చెప్పనులే"

"ఏమిటీ, తెలుగు కుర్రాడా? ఏదీ ఇలాగియ్యి ఫోన్"

"ధన్యవాదాలు. మీ మైక్రోవేవ్ అవెన్ మోడెల్ నెంబరేమిటీ?

"చంపావు రామాంజనేయులూ, అదేమో గోడలో ఉంది. పుస్తకంలో ఆరు మోడెల్ వివరాలు ఉన్నాయి. ఇప్పుడెలా?

"మీ అవెన్ తలుపు తీసి, వెనకాల వేపు చూడండి. అక్కడ మీకు రెండు అంగుళాల స్టిక్కర్ లో మీ మోడెల్ నెంబరు ఉంటుంది"

"ఓ అలాగా...ఒక క్షణం ఉండండి రాబర్ట్ గారూ..ఓకే...మోడెల్ నెంబరు హెచ్ హెచ్ 4545 - 6464 D"

"క్షమించండి. ఆ మోడెల్ నెంబరు మా కంప్యూటర్లో లేదు. డిస్కంటిన్యూడ్ మోడల్ అయిఉంటుంది"

"మరి మా ఇంట్లో గోడలో గంట క్రితం దాకా నిక్షేపంగా ఉంది కదా. ఇప్పుడు దిస్కంటిన్యూడూ, గాదిదగుడ్డూ అంటే ఎలాగా? "

"ఓకే, పాత సరుకు అయినా రిపేరు చెయ్యగలగడమే మా జనరల్ ఎలెక్టిక్ వారి ఘనత. మా తరువాత ఎప్పాంయింట్మెంట్

వచ్చే శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకి"

"వచ్చే వారమా" ఒక మగ పొలికేక.

"వచ్చే వారమా?" అంతకు రెట్టింపు ఆడ పొలికేక.

"క్షమించాలి బాబోయ్. మళ్ళీ ఒక సారి చూస్తాను. ఓకే. ఇప్పుడే ఒక కేన్సిలేషన్ వచ్చింది. ఇంకొక రెండు గంటలలో మీకు కుదురుతుందా?"

"తప్పకుండా. మా ఇంటి ఎడ్రసు ఇవ్వనా?"

"అక్కర లేదు సార్. మీ కాకినాడ ఎడ్రసు కూడా మా కంప్యూటర్లో ఉంది. మీ క్వీన్ గారిది వైజాగ్ కదా"

"ఓరి నాయనోయ్, అదేం కంప్యూటర్ నాయనా"

"క్షమించాలి. చెప్పకూడదు. మా రిపేరు వాడు మీ ఇంటికి వచ్చినందుకు ఎనభైతొమ్మిది డాలర్ల ఎనభై తొమ్మిది సెంట్లు. మీరు రిపేరు చేయించుకుంటే ఆ డబ్బు రిపేరు ఛార్జీలకి అన్వయిస్తాం."

"రిపేరు చేయించకపోతే?

"చంపేస్తాను"

"మేడం ఏమంటున్నారు?"

"నిన్ను కాదు రాబర్టూ. నన్ను. సరే, రిపేరు వాడిని పంపించు. నీకు రాత్రి మూడయింది కదా. ఇంటికెళ్ళి పడుకో"

"గుడ్ నైట్ సార్. జనరల్ ఎలెక్ట్రికల్ వారిని పిలిచినందుకు ధన్యవాదాలు. మరొక ఐదు నిముషాలలో మీకు నేను మీకు చేసిన సేవ మీద ఒక సర్వే వస్తుంది. దయ ఉంచి వెంటనే పంపించి నాకు సహాయం చెయ్యండి."

"ఈ పాటికి వారంలో రెండు రోజుల వంట ఐపోవును. ఖర్మ"

గంటన్నర గడిచింది. నిమిషానికో యుగం అంటే ఏమిటో ఏమిటో నాకూ, క్షణానికో యుగం అంటే ఏమిటో మహారాణీకీ అనుభవం అయింది. వంటింట్లో వేడి పెరిగిపోతోంది. ఇవేమీ విరహతాపాలు బొత్తిగా కాదు.

డోర్ బెల్ మోగింది.

గబ, గబా తలుపు తీశాడు యజమాని.

జనరల్ ఎలెక్ట్రిక్ వారి రిపేర్ బట్టలలో ఒక నల్ల ఘటోత్కచుడు "నువ్వేనా రాహూ అంటే" అన్నాడు.

"అవునవును. నేనే లోపలికి రండి."

"ధన్యవాదాలు. నా పేరు కేడీ గ్రీడ్."

"కేడీ యా? గ్రీడా?" ఏదో అనుమానం వేసింది నాకు.

"అవును. మీ మైక్రోవేవ్ ని చూడనివ్వండి. ఇది కొని ఎన్నాళ్ళయింది. అసలేం జరిగింది"

"అందులో పులుసు వేడిచేద్దామని లోపల పెట్టి పది సెకండ్ల బటన్ నొక్కగానే టప్ అని పనిచెయ్యడం మానేసింది. మామూలు కంటే తక్కువ పులుసే పెట్టాను. ఇద్దరమే కదా. చిన్న గిన్నే. దానికే ఇలా అవుతుందా. పదేళ్ళనించి బాగానే పనిచేస్తోందిగా?"

"పదేళ్ళయిందా కొని. టప్ అని శబ్దం చేసిందా. హా తెలిసెన్"

"ఏం తెలిసింది?"

"దాని ఫ్యూజు పోయింది"

"ఓస్ అంతే కదా?" ఊపిరి పీల్చుకున్నాను. మరేదైనా పెద్ద పార్టు పోతే నా పర్సు ఖాళీ అయిపోయేది కదా అనే రిలీఫ్ తో.

"ఇప్పుడు బాగు చేసెయ్యగలవా? రాత్రికల్లా వారానికి సరిపడా వంట పూర్తి చేసెయ్యాలి. ప్లీజ్"

"చెయ్యొచ్చు కానీ, ఎంతవుతుందో మీకు చెప్పాలిగా, ఉండండి ఇప్పుడే వస్తాను" అని బయట తన వేన్ దగరకి వెళ్ళి

ల్యాపుటాపు కంప్యూటరూ, ఛార్జి కార్డు తీసుకునే యంత్రమూ, నాలుగు స్క్రూ డ్రైవర్లూ, ఒక సుత్తీ , అరంగుళం సైజులో ఉండే ఆరు ఫ్యూజుల పట్టే పెట్టే పట్టుకొచ్చాడు గ్రీడు గాడు. ఆ ఫ్యూజులన్నీ వివాహభోజనం పద్యం పాడేసి, గిన్నెలన్నీ ఖాళీ చేసేశాక ఘటోత్కచుడి చేతిలో ఉన్న అతి చిన్న సైజు గదలా ఉన్నాయి ఈ జనరల్ ఎలెక్ట్రిక్ ఘటోత్కచుడి చేతిలో.

"గుడ్ న్యూస్, ఫ్యూజ్ ఖరీదు మూడు డాలర్లు. వెయ్యడానికి అరగంటా పడుతుంది"

"వేసెయ్, వేసెయ్. ఈ లోపుగా నేను పోపు సామాను రెడీ చేసుకుంటాను"

"ఆగాగు. ఏమంటివి, ఏమంటివీ? ఫ్యూజు మూడు డాలర్లా? సరే, మిగిలిన ఖర్చు ఎంతంటివి?"

"ఆగండాగండి. అదే మా ల్యాపుటాపు లెఖ్ఖ కడుతోంది. యస్, ఫ్యూజు మూడు డాలర్లు, అది ఈ బిల్ట్ - ఇన్ మైక్రోవేవ్ వెనకాల గోడ వేపు ఉంటుంది కాబట్టి మొత్తం అంతా బయటకి తియ్యడానికి నూట డభై మూడు డాలర్లు, ఫ్యూజు వేసి మళ్ళీ వెనక్కి మొత్తం అంతా బిగించి పరీక్ష చెయ్యడానికి ఫీజు మరొక నూట పది డాలర్లు మాత్రమే. ఇది వెనక్కి పెట్టడం బయటకి తియ్యడం కన్నా తేలిక కాబట్టి కన్సెషన్ రేటు. ఈ రిపేరు చేయించుకుంటే నేను ఇక్కడికి వచ్చినందుకు మీరు ఎలాగా కట్టాల్సిన ఎనభై తొమ్మిది డాలర్ల ఎనభై తొమ్మిది మినహాయించి, ఒబామా గారికివ్వ వలసిన పన్ను కూడా కలపగా, మీరు చెల్లించవలసిన మొత్తం $215.21. కానీ ఇదేదో పదేళ్ళ క్రితం కొన్న సరుకు కాబట్టి, ఫ్యూజు వెయ్యగానే పనిచేస్తుందని గ్యారంటీ ఇవ్వం. కానీ మీరు పూర్తి డబ్బు చెల్లించాలి. పనిచెయ్యకపోతే మా వద్ద మాత్రమే దొరికే సరి కొత్త మైక్రోవేవ్ కుంపటి కొనుక్కోడానికి పాతిక డాలర్లు తగ్గించే క్యూపన్ ఇస్తాం. అదైనా మా వెబ్ సైట్ లోంచి కొనుక్కుంటేనే. మీరు చెక్కు రాస్తారా, క్రెడిట్ కార్డు వాడతారా?" ఆయాసపడ్డాడు గ్రీడు గాడు.

"చెక్కు రాస్తే తొందరగా చేస్తారా? క్రెడిట్ కార్డు ఇస్తే తొందరగా చేస్తారా? ఇదిగో పోపు రెడీ అయిపోయింది. పులుసులో ముక్కలు స్టీమ్ అవడమే ఆలస్యం". ఆయాసపడుతోంది క్వీన్ విక్టోరియా.

"ఆగాగు గ్రీడూ. తొందర పడకుము. వెధవ మూడు డాలర్ల ఫ్యూజు వెయ్యడానికి రెండు వందల పదిహేను డాలర్లా? ఆ వెధవ ఫ్యూజు కొనుక్కుని, నేనే వేస్తాను" ఆవేశపడ్డాడు ఇంటి యజమాని.

"క్షమించాలి. ఈ ఫ్యూజు మేము అమ్మకూడదు. మీరు వెబ్ లో కొనుక్కోవచ్చును. వారం రోజుల్లో వస్తుంది"

"నువ్వు రిపేర్ చేస్తావా? సరేలే. పైగా వారం తర్వాతా? ఆ వారం అంతా ఏం తింటాం?. బుద్ధి లేకపోతే సరి"

"ఇంతకీ మీరు ఏం డిసైడ్ చేసుకున్నారు? రిపేర్ చెయ్యనా, వద్దా?" వస్తువులు సద్దుకున్నాడు గ్రీడు.

"అఖ్ఖర లేదు. ఇక నువ్వు వెళ్ళొచ్చు" అరిచాడు యజమాని.

"మరి నా ఎనభై ఎనిమిది డాలర్ల చిల్లరో? చెక్కు రాస్తారా? క్రెడిట్ కార్డు ఇస్తారా?"

"ఇదిగో క్రెడిట్ కార్డు. అనుభవించు. ఇంత డబ్బు ఉత్తిపుణ్యాన్న అందరం ఇస్తున్నా మీ వెధవ జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ దివాళా తీస్తోంది"

"ఆ విషయాలు నాకు తెలియవండి, ఐ ఒన్లీ వర్క్"

"ఆగాగు. ఆ వెధవని ఇప్పుడు పంపించేస్తే, వాట్ అబౌట్ ముక్కల పులుసూ, దోసకాయ పప్పూ, ?"

"అబ్బబ్బ, వెధవ గోల. వీణ్ణి పంపించి, వెంఠనే వాల్ మార్ట్ కి వెళ్ళి యాభై డాలర్లకి కౌంటర్ మీద పెట్టుకునే మాంఛి మైక్రోవేవ్ కొనుక్కొస్తాను. అక్కడ చెక్కు రాయమంటావా? క్రెడిట్ కార్డు రాయనా?

"నీ మొహంలా ఉంది. ఈ ఐడియా ముందే చెప్పి చావలేకపోయావా? మూడు గంటల వంటా, తొంభై డాలర్లు ఈ వెధవ మొహాన్నా ఉత్తి పుణ్యానికి తగలేశావ్?" కెవ్వున కేక.

"అదిగో, ఆ కేకే కొంపముంచింది. కాస్సేపు కూడా ఆలోచించుకోనివ్వకుండా వారమో, వంటో అనుకుంటూ ప్రాణం తీశావు".

"క్షమించండి. మీ క్రెడిట్ కార్డు రిజెక్ట్ అయింది" గ్రీడు గాడి గోడు.

"రిజెక్ట్ అయిందా" కెవ్వున యజమాని కేక.

"అవును సార్. ఇది నిన్నటితో దీని గడువు తీరిపోయింది. ఇప్పుడు మీరు చెక్కు ఇస్తారా? మరొక క్రెడిట్ కార్డు ఇస్తారా?"

"వెధవ గోల. ఇదిగో స్వచ్ఛమైన సరికొత్త వంద డాలర్ల నోటు. చిల్లర ఉందా?"

"క్షమించాలి. మేము రొఖ్ఖం తీసుకోకూడదు. మీరు చెక్కు ఇస్తారా? మరొక క్రెడిట్ కార్డు ఇస్తారా?"

"బాబోయ్, ఇదిగో చెక్కు. వెళ్ళిపో, మా ఇంటికి వచ్చినందుకు మా ధన్యవాదాలు" జుట్టు పీక్కున్నాడు యజమాని.

"జనరల్ ఎలెక్ట్రిక్ వారిని మీ ఇంటికి రానిచ్చినందుకు నా ధన్యవాదాలు కూడా" అని గ్రీడు గాడి నిష్క్రమణ.

మరొక గంటలో సరికొత్త మైక్రోవేవ్ ఇంట్లో ప్రవేశం. దానికి ఆయుధ పూజ, వారం వంట ఆ రాత్రికే పూర్తి.


గోడలో బిగించబడి ఉన్న మైక్రోవేవ్ కుంపటి నిస్సహాయంగా చూపులు. అది త్వరలోనే గిన్నెలు, గరిటెలూ దాచుకునే చోటుగా మార్పిడి.

హఠాత్తుగా ల్యాపుటాపులో కొత్త ఈ మెయిల్ వచ్చిన ధ్వని.


అది ఏమిటో నేను చూచుట. అందులో ఒకటి జనరల్ ఎలెక్ట్రిక్ వారి కష్టమర్ సర్వీస్ వారి సర్వే. మరొకటి జనరల్ ఎలెక్ట్రిక్ వారి రిపేరు సర్వీస్ వారి సర్వే. నేను కెవ్వున కేక పెట్టుటా, ఎందుకు అస్తమానూ ఆ కేకలూ. కాస్త కంట్రోల్ చేసుకోలేవూ అని క్వీన్ విక్టోరియా వారి సలహా!

❖❖❖❖❖




Wishing you a HAPPY DIWALI
SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW

**- శ్రీ ప్రసాద్ కట్టుపల్లి, హైద్రాబాద్**

ఛందశ్శాస్త్రం-8 వ భాగము

ప్రాస బేదాలు,,,,,

6..రేఫయుత ప్రాసము,,,

వట్రుసుడితో కూడిన హల్లులు (కృ,,,గృ,,,తృ,,పృ మృ)రేఫముతో కూడిన హల్లులు( క్రుమ్మురు ..క్రూరము,,,మొ) ఇవి సమానమైనఉచ్చారణ కలిగి ఉన్నవి,,ఉచ్చారణాలో సామ్యమున్నప్పటికి వ్రాయుటయందు భేదమున్నందున వీటి మద్య ప్రాస వొసగదు,,,ర వత్తుకు క్రావడి అనే పేరున్నది,ఇది ప్రాసగానున్నచో దాని ముందక్షరం గురుపై ఉండ వలెను

ఈక్రారపలుకునకు మొద
లై క్రాలుచుఁదేలి ప్రాసమగుఁదనతనకే
శ్రీ క్రొమ్ముడి సౌందర్యము
వాక్రువ్వందరమె యురగ వరునకునైనన్

రేఫతో కూడిన క ప్రాసాక్షరం గావాడబడింది ఎక్కడ కృ తీసుకొనలేదు,,,ప్రాసకుముందన్ని గురువులే వాడ బ డినవి

7.లఘుద్విత్వ ప్రాసము,,,,,,

అద్రుచు,,,కద్రువ ,,, విద్రుచు ఇలాంటి పదాలలో ఉన్న రేఫ తేల్చి పలకబడుతుంది ప్రాసాక్షరముగా ఇలా రేఫతో కూడి ఉన్న అక్షరం వాడితే అది లఘుద్విత్వ ప్రాస అవుతుంది

""విద్రుచె వినతాత్మజుడు దిక్కులద్రువనగ ""

పైన ద్రు అనే ప్రాసాక్షరం ద్రు అనే ప్రాసయతిగా వాడ బడినది,

పూర్వ ప్రస్వాన్ని గురువుగా మార్చలేని తేలికగా పలకబడే ద్విత్వాక్షరం ఇది,,, ...సంయుక్తాక్షరములకు,,,

ద్విక్త్వాక్షరములకు ముందున్న అక్షరాలు గురువులు అని మనం నేర్చుకున్నాము ...కాని ఇక్కడ కాలేదు కారణం తేలికగా పలకబడటం,,,ఇది గమనించినచో మనకు లఘుద్విత్వ ప్రాసము అర్థం అవుతుంది,

8.వికల్పప్రాసము,,,,,,

క చ ట త ప అనే అయిదు అక్షరాలకు అనునాసికాక్షారాలు పరమైతే ఒక్కోసారి పంచమాక్షారాలు,(ఙ ఞ ణ న మ) ఒక్కోసారితృతీయాక్షరాలు(గ జ డ ద బ) ఆదేశంగా వస్తాయి,,అలా ఆదేశంగా వచ్చిన అనునాసికాక్షారాలు వర్గ తృతీయాక్షరాలు పరస్పరం ప్రాసచెల్లటమే వికల్ప ప్రాసము.,

పద్మాసమానమగు మన
పద్మావతిఁజూచి ధరణి పాల సుతుండు
ద్యన్మోదంబునఁదనముఖ
పద్మము నలరించెననుచుఁబరిజనులలరన్లె

పై ఉదా హరణలో,,1..2..4..పాదాలు ద్మ అనే ప్రాసతోను,,,3 వ పాదము అనునాసికం ఆదేశముగా వచ్చిన న్మ అనే అక్షరం తో ప్రస వేయ బడినది

(ఉద్యత్+మోదము,,ఉద్యోన్మాదము) వికల్పప్రాసము

9..ఉభయ ప్రాసము,,,,

స కార న కారాలు సంస్కృత వ్యాకరణ సూత్రములచే ,,,ష కార ణ కారములుగా మారుచున్నవి అలా మారిన షకార ణ కారములు సహజ ష కార ణ కారములతో ప్రాసచెల్లటం ఉభయ ప్రాస మైనది.,,,

విసరాంబుజ మిత్రునకు
న్విషమ శిలీముఖ సహస్ర నిభాగాత్రునికిన్

పైన విస లోని సహజ స కు
న్విష లోని ఆదేశ ష కు ప్రాస కుదిరి ఉభయ ప్రాసమైనది.

వినుమతి గుహ్యమునారా
యణ కవచము భక్త వాంచితార్థ ప్రదమున్

(నార+అయన**నారాయణ)

పైన సహజ నకారం ఆదేశ ణ కారముతో ప్రాస చెల్లినది,,,ఈతీరుగ ఉభయ ప్రాసము లైనవి.,,

10..అను నాసిక ప్రాసము

ద్విక్త్వాలైన న కార మ కారాలు(న్న,,,మ్మ)క్రమముగా పూర్ణబిందు పూర్వకాలైన న కార మ కారాలతో (ంన.,,,,ంమ) ప్రాస కుదరటం అనునాసిక ప్రాసము,,,,,,

ద్విత్వ నకారమునకుదా హరణ.,,,

కం//
కన్నీరు గార్చయరి పం
తం నాపడు యుద్ధమందు దలపడు దయసే
తిన్నగ యుద్ధము జరిపం
తంనెరపంగ వలయునుగ ధక్షత  తోడన్
పై ఉదాహరణలో ద్విత్వ నకారమైన న్నీ...న్న  ల తో,,పూర్ణ బిందు పూర్వకమైన న కారం " ంనా,,,ంనె"  లతో  ప్రాస కుదిరి అనునాసిక ప్రాసమైనది.,
ద్విత్వ మ కారమునకుదాహరణ
కం.
కమ్మగ ఛందము నేర్చి మ
నం మిక్కిలి సంతసంబున నలువ రాణిన్
నెమ్మికతో గొలువక్షర
పుం మాలలు పద్యరూపము నొసగరె కవుల్
పై ఉదాహరణలో ద్విత్వ మ కారమైన " మ్మ...మ్మి"  ల తో,,పూర్ణ బిందు పూర్వకమైన మ కారం "ంమి..,,,ంమా"  లతో ప్రాస కుదిరి అనునాసిక ప్రాసమైనది.,

11.ప్రాస మైత్రి ప్రాసము.,,,
పూర్ణ బిందు పూర్వకాలైన బ  కారమునకు(ంబ) ద్విత్వ  మ  కారముతో ప్రాస చెల్లటమే ప్రాసమైత్రి ప్రాసము.,,,
కమ్మనైనది ఛందము యంబుజాక్షి
డంబమేమాత్ర మెరుగని దమ్మ చూడ
నమ్మి వ్రాయుము పద్యము నంబ నీవు
కంబమైనీవు జగమున పెమ్మి గొనుము
పైన చూచినచో  ద్విత్వ మ కారము "మ్మ....మ్మి "  లకు  పూర్ణబిందు   బ కారము " ంబ" నకు ప్రాస ప్రాస యతి కూడ వేయ బడినది,

12...ప్రాసవైరము,,,,,
ప్రాస కుదరని వాటికి ప్రాసవేయడం ప్రాసవైరము,,,ర అనగా సాదురేఫకు  ఱ అనగా శకట రేఫకు ప్రాస వేయరాదు,,
రేఫకు,,,,రేఫ తోను శకట రేఫకు శకట రేఫతో మాత్రమే ప్రాస వేయ వలెను,,,,

13 స్వవర్గజ ప్రాస.....
"థ,,ధ "    లకు    "ద  ధ "   లకు,,,,,"ట   డ"..,,లకు ప్రాస వేయుటను స్వవర్గజ ప్రాస అందురు.,,,
థ,,,ధ,,,లకుదాహరణ
గంధవాహ సుతుడు గవయుగ
మంథరగతి నెవ్వడాగు మనయోదులలోన్.,

పైన థ.,,ధ.,,లకు  ప్రాస కుదిరినది,,
ఎండకు వానకోర్చి తన యిల్లు ప్రవాసపు జోటునాకయా
కొంటి నలంగి తిన్న దురకుందఱి దప్పెను దప్పిపుట్టినో
ండ  కు   ంట   కు ప్రాస చెల్లినది.,,

14.ఋప్రాసము
ఋ అనే అక్షరం రేఫతో (ర తో) ప్రాస కుదరటమే ఋప్రాసము,,,,
యణాదేశ సంధిలో ఋ అనే అక్షారము ర గా మారుతుంది,,, అలా.,ర.,,కు,,,,ఋ,,,కు  ప్రాసపొసుగుటనే ఋప్రాసము అందురు.,
ఉదాహరణకు ,,,.,,
గారాబునొగబుల యువతి
నారాధించి,తరియించఁగారాజెలమిన్
యారాణినిఁబెండ్లాడియు
తా ఋషి ధర్మంబుతోడ తరుణింగూడెన్.
పై ఉదా హరణలో  1  2   3   పాదాలలో రేఫ యు.,,4 వ పాదములో ఋ కారము ప్రాసాక్షారము గా వాడబడి  ఋ ప్రాసమునకుదాహరణ అయినది.,

15..లఘుయకార ప్రాసము
సహజమైన యకారానికి అలఘు య కారమని .,సంధి జరిగిన చోట వచ్చిన య కారాన్ని.లఘు య కారమని అందురు,,,ఈ అలఘు  లఘు యకారాలతో ప్రాస కూర్చటం.,లఘుయకార ప్రాసము
నాయన వద్దనో పిలచి నాయనురాగసుధాబ్ధి పొంగరా
ణీయితనిన్వరింపనుచు నెమ్మిని రాజుకు నిచ్చి పంపునో
మొదటి పాదములోని య సహజ సిద్ద అలఘు యకారము
రెండవ పాదములో రాణీ+ఇతనిన్**రాణీయితనిన్ యడాగమముగా వచ్చిన లఘు య కారము ఈ రెంటికి ప్రాస కుదిరి లఘుయకార ప్రాసమైనది.

16..అభేదప్రాసము,,,,,,
ల ళ డ,,,,,, లుమూడును భేదము లేనివని చెప్పబడినది ( ల డయోరబేదహ్ః ) యతి  మైత్రినందుకూడ చెప్పు కున్నాము.,,,,అలాగే   ప్రాస మైత్రినందుకూడ ల   ళ   డ   అనే ఈ మూడు అక్షరములకు ప్రాస మైత్రి కలదు కావున ఇది అభేద ప్రాసము అయినది.,,,,
ఏలమని రాజు తననిక నేల మనుచు
పేడె రాణిని మనసార పేడ్కతోడ
బాలచంద్రు వరించు మాంచాల రీతి
కోడె రాజును వరియించెఁగూర్మిరాణి

ల,,,,డ.,,,,అనే అక్షరాల మద్య ప్రాస పాటింపబడి ఇది అభేద ప్రాసమైనది,,,,,,

కొడుకులు దానును గుబ్లపు

దళములు కరిఘటలు భటరధవ్రా తములున్

డ.,,ళ  కు ప్రాస పాటించ బడినది.,,

17.. సంధిగతప్రాసము.,,,,,

సంధి జరిగే సమయంలో ఉన్న హల్లుకు బదులుగా వేరొక హల్లు ఆదేశంగా వస్తే., ఆదేశంగా వచ్చిన హల్లుకు  సహజమైన హల్లుతో ప్రాస కుదరటం సంధిగతప్రాసము అగును.,,,

దివిజులాశ్చర్యమంద శౌరివడపైచె

జెంగి వోనీకమధురలో నంగరినన

పై ఉదా హరణందు,,మొదటి పాదము లోని "దివి" అనెడి దానిలోని వకార ప్రాసాక్షరానికి ప్రాసయతి స్థానములోని(శౌరి+పడ**శౌరివడ,,గ స డ ద వాదేశ సంధి )"రివడ"...ప స్థానములో వచ్చిన వ తో ప్రాస యతి చెల్లినది,,,,.,,,ఇలా ప్రాస ఏర్పడటానినే సంధి గత ప్రాసము,అందురు,,,,,

అయితే,,,ఈ 17 రకాలైన ప్రాస భేదాలే కాకుండా,,,,శబ్దాలంకార ప్రాసములు అని మరికొన్ని అప్పకవి చే చెప్ప బడినవి,,,, అవి శబ్దాలంకార ప్రాసములు..,,,

సాదారణముగా ప్రతి పద్య పాదములోని రెండవ అక్షాన్ని ప్రాస అంటారని మనల్ని నిద్ర లేపడిగినా చెబుతాము.,,, కాని ప్రతి పాదములోని రెండవ అక్షరమే కాకుండా  3......4......5.....అక్షారాలను కూడ నాలుగు పాదాలలోను సమంగా నిలుపు కుంటూ వ్రాసే విధానానినే అప్పకవి  శబ్దాలంకార ప్రాసములు అని నామ కరణం చేసినారు,,,ఇది అప్పకవి చే చెప్పబడిన క్రొత్తకళ.

దీనిని గురించి రేపటి పాఠములో చెప్పు కుందాము,,

ఈ శబ్దాలంకార ప్రాసములు.,,,7 రకములు

1..సుకర ప్రాసము,,,

2.,దుష్కర ప్రాసము

3..ద్వంద్వప్రాసము

4..త్ర్యక్షరప్రాసము

5..చతుష్ప్రాసము

6..అంత్యప్రాసము

7..అను ప్రాసము...

1..సుకర ప్రాసము.,,,,,

ఏ మాత్రము కష్టము లేకుండా ప్రాసాక్షరమును కూర్చు కోవటం,,,సుకర ప్రాసము,,,,తేలిక ప్రాసగా భావించ తగును

రాణీ నినుగని వినుమని

వాణీ విలసితమని నవ వాఙ్మణి మయమౌ

బాణీలుగట్టి కృతిపా
రాణీలనుఁబెట్టి రాజు రసమయ సతికిన్
పైన ణ కారముతో చాల సునాయాసనముగా ప్రాస   కూర్చ బడినది కావున ఇది సుకర ప్రాస అయినది,,,,,

2 ..దుష్కరప్రాసము..,
సుకరముగా కాకుండా,,,,విసర్గ పూర్వకంగా కాని సంయుక్తాక్షరాలు లేదా ద్విత్వాక్షరాలు గాని  ప్రయత్నముగా వాడి ప్రాస కూర్చుకొనుటను దుష్కర ప్రాస అందురు...
ఏక్షణమైనను నిన్న
త్యక్షాం బుగజూడకున్న యమితనిరాశన్
జక్షూ దరిద్రతను రా
జాక్షణమున మునుగు. దుఃఖ శరధిని రాణీ
పై ఉదా ,,,లో క  ష ల సంయోగాక్షరము సాఫీగా సాగేది కాదు..,దుష్కర మైనది.అందువలన ఇది దుష్కరప్రాసమునకు ఉదాహరణ అయినది.,

3..ద్వంద్వప్రాసము,,,,,,
ప్రతిపాదములోని రెండవ అక్షరం ప్రాసాక్షరం కదా దానితో పాటుగా 3 వ అక్షరాల్ని కూడ ఒకటిగా వేయటం ద్వంద్వ ప్రాసమనబడును,,,
ఉదాహరణకు
కంజనయన భవభీతి వి
భంజన శుకశౌనకాది బహుముని చేతో
రంజన ద్వంద్వ ప్రాసము
నంజన నిప్పాటఁబల్కినం గృతులందున్
పై ఉదాహరణలో "జన" అనే రెండక్షరాలు ప్రతి పాదములోను 2....3...అక్షరాలగా వాడబడి ద్వంద్వ ప్రాసమునకుదాహరణ మైనది .,

4..త్ర్యక్షరప్రాసము,,,,,
అటులనే ప్రతి పాదమునందు 2.....3....4...స్థానములలోని అక్షరాలు ఒకేరీతిగా వాడిన యెడల అది త్ర్యక్షర ప్రాసము అగును
ఉదాహరణకు
రాణినిగనినారటే రే
రాణి నిగనిగలు గలట్టి రమణీమనియా
రాణిని గనినట్టి కనులు
వాణిని గన్నట్టి కనులు వాక్రువ్వంగన్
పై ఉదాహరణ చూచినచో.,,,,," ణీ న  గ " అనే మూడక్షరాలు ప్రతి పాదములోను,,,2....3....4..స్థానాలలో వ్రాయ బడి త్ర్యక్షర ప్రాసమునకు ఉదాహరణ అయినది.,

5..చతుష్ప్రాసము,,,,

పద్యము నందుగల నాలుగు పాదాలలోను ,,2...3...4...5...స్థానాలలో  గల అక్షరాలు ఒకే రీతిగా వ్రాయబడటం చతుష్ప్రాసము అగును.,,

ఉదాహరణకు

వారణ వరద నిశాట వి

దారణ వీరావతార ధరణీవలయో

ద్ధారణ విరచిత సత్యవ

ధూరణ విజయయనఁదగి చతుష్ప్రాసమగున్,

(అనంతుడు ఛందోదర్పణము)

పై ఉదాహరణ గమనించినజో,   మొదటి  మూడు పాదములలో,,2    3    4    5   స్థానములలో గల అక్షారాలు గమనించినచో  ,,,"రణవర,,,,రణవీర,,,రణవిర,,,,అనే అక్షరాలు వాడ బడి చతుష్ప్రాసము నకు ఉదా హరణమైనది

6..అంత్యప్రాసము,,,,

పద్యములోని అన్ని పాదాలు,,,,2 వ అక్షారం ప్రాసాక్షరం అని తెలుసు మనకు,,,,అది కూర్చుకుంటూ,,,4  పాదాల  చివరన కూడ ఒకే అక్షరాల్ని వాడటం అంత్య ప్రాస అవుతుంది,,,

ఉదాహరణకు ,,

నందాంగనాకుమారా!

మందరగిరిధీర దనుజమదన సంహారా

బృందా గహన విహారా!

కందర్పాకార రాధికా శ్రీ జారా

పై ఉదాహరణ లో గమనించినచో,,మారా,,,,హారా...హారా,,,జారా.,,అనే అక్షరాలు వాడబడినాయి,,,,రా,,,అనే అక్షరం చివర వాడబడినది అలాగే దాని పూర్వాక్షరాలన్నీ గురువులే అయినాయి.,,గమనించగలరు.,

దినికి గల నియమాలు,,

1.అత్యప్రాస పూర్వాక్షరం అన్నింట గురువు గాని,,,లఘువు గాని ఏదో ఒకటే అయి ఉండాలి,,

2...అత్యప్రాసకు పూర్వాక్షరం గురువు అయితే ఒక అక్షరానికి లఘువు అయితే రెండక్షరాలకు స్వర భేదము లేకుండా ఉండాలి ,,,

7...అనుప్రాసము

ప్రాసాక్షరం అయిన పాదములోని రెండవ అక్షరం పద్యములో పదే పదే అనేక పర్యాయములు వచ్చినచో అది అనుప్రాసము అగును,,,

ఉదాహరణకు

విప్రప్రకరముని  ప్రీ

తిప్రద సుప్రభవ యప్రతిమధోః ప్రభవా

విప్రనుత సుప్రసన్నయ

నుప్రాస ప్రణ మిదిమను ప్రియ చరాతా !

(ఛందోదర్పణము  అనంతామాత్యుడు)

పై ఉదాహరణ గమనించినచో ,,, ప్ర,,,,అనే ప్రాసాక్షరం పద్యం మొత్తములో 12 సార్లు వాడబడినది,,

ఈ విదముగా ప్రాసాక్షరం పద్యములో అనేక పర్యాయములు వాడ బడటాని అను ప్రాసము అందురు దీనినే""వృత్యనుప్రాస శబ్దాలంకారము"గా కూడ గుర్తించినారు,,,,

ఇంత వరకు మనము పద్య రచన చేయటానికి అవసరమైన అన్ని విషయాలు,,,అనగా  గురు లఘువుల నిర్ణయం ,,,,గణాలు , గణ విభజన.అందలిరకాలు,,యతులు.యతిభేదాలు..ప్రాసయతి  ,ప్రాస,ప్రాసభేదాలు.,,తెలుసుకున్నాం ,ఇదంతా ముడి సరుకైతే ఇప్పుడు మనం ఈ ముడి సరుకుతో అద్భుతమైన రూపం తయారు చేయాలి అంటే పద్యాలు వ్రాయటం,,,, పద్యాలందలి బేధాలు ఎలా ఉంటాయి...ఏపద్యరచనకు  ఏఏ గణాలు వాడాలి ఏ పద్యమునకు యతి స్థానమేమిటి అనేది తరువాత  పాఠాలలో తెలుసు  కుందాము,

,,,,,,,,,సశేషం.,,,,

❖❖❖❖❖




❖❖❖❖❖









ఓం శ్రీమహాగణపతి

గురుఃబ్రహ్మ గురువిష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరం ॥

ఆదిత్యాయచ, సోమాయ మంగళాయ బుధాయచ ।
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

# మెడికల్ ఆస్ట్రాలజి (వైద్య జ్యోతిష్యం)

(గత సంచిక తరువాయి)

## గ్రహములు గోచారంలో దోషప్రదంగా వున్నప్పుడు పఠించవలసిన స్తోత్రములు

గత సంచికలో చంద్ర, కుజ, బుధ, గురు గ్రహములకు సంబంధించిన స్తోత్రములు వ్రాశాను. ఈ సంచికలో శుక్ర, శని, రాహువు, కేతువు సంబంధ స్తోత్రములు వ్రాయుచున్నాను.

## శుక్ర గ్రహం : (శుక్రవారం ప్రీతికరం)

శుక్ర గ్రహ స్తోత్రం 20 సార్లు పఠించవలెను.

## శుక్ర గ్రహ శ్లోకం

శ్లో॥ హిమకుంద మృణాళాభం దైత్యానాం పరమంగురుం ।
సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహం ॥

## శ్రీ మహాలక్ష్మ్యష్టకమ్



నమస్తేస్తు మహామాయే శ్రీ పీఠే సురపూజితే
శంఖచక్ర గదాహస్తే మహాలక్ష్మి నమోస్తుతే ॥

నమస్తే గరుడారూఢే డోలాసుర భయంకరీ
సర్వపాపహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే ॥

సర్వజ్ఞే సర్వవరదే సర్వదుష్ట భయంకరీ
సర్వదుఃఖహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే ॥

సిద్ధిబుద్ధి ప్రదే దేవి భుక్తిముక్తి ప్రదాయినీ
మంత్రమూర్తే సదాదేవి మహాలక్ష్మీ నమోస్తుతే ॥

అద్యంతరహితే దేవి ఆదిశక్తి మహేశ్వరీ
యోగజ్ఞే యోగసంభూతే మహాలక్ష్మీ నమోస్తుతే ॥

స్థూలసూక్ష్మ మహారౌద్రే మహాశక్తి మహోదరే
మహాపాపహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే ॥

పద్మాసనస్థితే దేవి పరబ్రహ్మ స్వరూపిణీ
పరమేశి జగన్మాత ర్మహాలక్ష్మీ నమోస్తుతే ॥

శ్వేతాంబరధరే దేవి నానాలంకారభూషితే
జగస్థితే జగన్మాత ర్మహాలక్ష్మీ నమోస్తుతే ॥

మహాలక్ష్మ్యష్టకమ్ స్తోత్రం యఃపఠేత్ భక్తిమాన్నరః
సర్వసిద్ధి మవాప్నోతి రాజ్యం ప్రాప్నోతి సర్వదా ॥

ఏకకాలే పఠేఃనిత్యం మహాపాప వినాశనం
ద్వికాలే పఠేనిత్యం ధనధాన్య సమన్వితం
త్రికాలే పఠేనిత్యం మహాశత్రు వినాశనం
మహాలక్ష్మీర్భవేన్నిత్యం ప్రసన్నా వరదా శుభా ॥

ఇతీంద్ర కృతం శ్రీ మహాలక్ష్మ్యష్టకమ్ సంపూర్ణమ్

## శ్రీ కనకధారా స్తోత్రమ్



వన్దేవన్దారు మన్దారమిన్దిరానన్ద కన్దలం
అమన్దానన్ద సన్దోహబన్ధురం సిన్ధురాననమ్

అంగం హరేః పులక భూషణ మాశ్రయన్తీ
భృంగాంగనేవ ముకుళాభరణం తమాలమ్
అంగీకృతాఖిల విభూతి రపాంగలీలా
మాంగల్యదాస్తు మమ మంగల దేవతాయాః

ముగ్ధా ముహుర్విదధతీ వదనే మురారేః
ప్రేమత్రపాప్రణిహితాని గతాగతాని!
మాలా దృశోర్మధుకరీవ మహోత్పలే యా
సామే శ్రియం దిశతు సాగర సమ్భవాయాః

విశ్వామరేంద్ర పదవిభ్రమ దానదక్షం
ఆనంద హేతు రధికం మురవిద్విషోపి
ఈషన్నిషీదతు మయి క్షణమీక్షణార్థం
ఇందీవరోదర సహోదర మిందిరాయాః

ఆమీలితాక్ష మధిగమ్య ముదా ముకుందం
ఆనంద కంద మనిమేష మనంగతంత్రమ్
ఆకేకర స్థిత కనీనిక పద్మనేత్రం
భూత్యై భవేన్మమ భుజంగ శయాంగ నాయాః

కాలామ్బుదాళి లలితోరసి కైటభారేః
ధారాధరే స్ఫురతి యా తటిదంగ నేవ
మాతస్సమస్త జగతాం మహనీయమూర్తిః
భద్రాణి మేదిశతు భార్గవ నన్దనాయాః

బాహ్వాన్తరే మురజితః శ్రితకౌస్తుభే యా
హారావళీవ హరినీలమయీ విభాతి
కామప్రదా భగవతో పి కటాక్షమాలా
కల్యాణ మావహతు మే కమలాలయాయాః

ప్రాప్తం పదం ప్రథమతః ఖలు యత్ప్రభావాత్
మాంగల్యభాజి మధుమాథిని మన్మథేన
మయ్యాపతేత్త దిహమన్థర మీక్షణార్థం
మందాలసం చ మకరాలయ కన్యకాయాః

దద్యాద్దయను పవనో ద్రవిణాంబుధారాం
అస్మిన్న కించన విహంగ శిశౌ విషణ్ణే
దుష్కర్మ ఘర్మ మపనీయ చిరాయ దూరం
నారాయణ ప్రణయినీ నయనామ్బు వాహః

ఇష్టావిశిష్టమతయోపి యయా దయార్ద్ర
దృష్ట్యా త్రివిష్ట పపదం సులభం లభన్తే
దృష్టిః ప్రహృష్ట కమలోదర దీప్తి రిష్టాం
పుష్టిం కృషీష్ట మమ పుష్కర విష్ట రాయాః

గీర్దేవతేతి గరుడధ్వజ సుందరీతి
శాకంభరీతి శశిశేఖర వల్లభేతి
సృష్టి స్థితి ప్రళయ కేళిషు సంస్థితాయై
తస్యై సమస్త్రిభువనైక గురో స్తరుణ్యై

శ్రుత్యై నమోస్తు శుభ కర్మఫల ప్రసూత్యై
రత్యైనమోస్తు రమణీయ గుణార్ణవాయై
శక్త్యై నమోస్తు శతపత్ర నికేతనాయై
పుష్ట్యై వమోస్తు పురుషోత్తమ వల్లభాయై

నమోస్తు నాళీక నిభాసనాయై
నమోస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై
నమోస్తు సోమామృత సోదరాయై
నమోస్తు నారాయణవల్లభాయై

నమోస్తు హేమాంబుజ పీఠికాయై
నమోస్తు భూమణ్డల నాయికాయై
నమోస్తు దేవాది దయా పరాయై
నమోస్తు శారంగాయుధ వల్లభాయై

నమోస్తు దేవ్యైభృగు నన్దనాయై
నమోస్తు విష్ణోరురసి స్థితాయై
నమోస్తు లక్ష్మై కమలాలయాయై
నమోస్తు దామోదర వల్లభాయై

నమోస్తు కాన్త్యై కమలేక్షణాయై
నమోస్తు భూత్యై భువన ప్రసూత్యై
నమోస్తు దేవాదిభి రర్చితాయై
నమోస్తు నన్దాత్మజ వల్లభాయై

సమ్పత్కరాణి సకలేన్ద్రియ నన్దనాని
సామ్రాజ్య దాన విభవాని సరోరుహాక్షి
త్వద్వన్దనాని దురితాహరణోద్యతాని
మామేవ మాత రనిశం కలయన్తుమాన్యే

యత్కటాక్ష సముపాసనా విధిః
సేవకస్య సకలార్థ సంపదః
సన్తనోతి వచనాంగ మానసైః
త్వాం మురారి హృదయేశ్వరీం భజే

సరసిజ నయనే సరోజ హస్తే
ధవళతరాంశుక గంధ మాల్య శోభే
భగవతి హరివల్లభే మనోజ్ఞే
త్రిభువన భూతికరి ప్రసీద మహ్యామ్

దిగ్ధస్తిభిః కనక కుమ్భ ముఖావసృష్ట
సర్వాహినీ విమల చారు జల ప్లుతాంగీం
ప్రాతర్నమామి జగతాం జననీమశేష
లోకాధినాథ గృహిణీమమృతాబ్ధి పుత్రీమ్

కమలే కమలాక్ష వల్లభే త్వం
కరుణాపూర తరంగితైరపాంగైః
అవలోకయ మామకించనానాం
ప్రథమం పాత్రమకృత్రిమం దయాయాః

స్తువన్తి యే స్తుతిభి రమూభి రన్వహం
త్రయీమయీం త్రిభువన మాతరం రమాం
గుణాధికా గురుతర భాగ్య భాజినః
భవన్తితే భువి బుధ భావితాశయాః

సువర్ణధారా స్తోత్రమ్ యచ్ఛంకరాచార్య నిర్మితం
త్రిసంధ్యం యః పఠేన్నిత్యం సకుబేర సమోభవేత్

ఇతి శ్రీమత్ శంకర భగవత్పాదాచార్య కృతం
కనకధారాస్తోత్రం సంపూర్ణమ్.

## అష్టలక్ష్మీ స్తోత్రమ్

### శ్రీ ఆదిలక్ష్మీ స్తోత్రమ్



సుమనసవందిత సుందరి మాధవి చంద్ర సహోదరి హేమమయే
మునిగణ వందిత మోక్షప్రదాయిని మంజుల భాషిణి వేదనుతే
పంకజ వాసిని దేవసుపూజిత సద్గుణ వర్షిణి శాంతియుతే
జయజయహే మధుసూదనకామిని ఆదిలక్ష్మి సదా పాలయమాం ॥

### శ్రీ ధాన్యలక్ష్మీ స్తోత్రమ్

అయికలి కల్మష నాశిని కామిని వైదిక రూపిణి వేదమయే
క్షీర సముద్భవ మంగళ రూపిణి మంత్ర నివాసిని మంత్రనుతే!
మంగళదాయిని అంబుజవాసిని దేవ గణాశ్రిత పాదయుతే
జయజయహే మధుసూదనకామినిధాన్యలక్ష్మీ సదా పాలయమాం ॥

### శ్రీ ధైర్యలక్ష్మీ స్తోత్రమ్

జయవరవర్ణిని వైష్ణవి భార్గవి మంత్రస్వరూపిణి మంత్రమయే
సురగణ పూజిత శీఘ్ర ఫలప్రద జ్ఞాన వికాసిని శాస్త్రనుతే
భవభయహారిణిపాపవిమోచని సాధుజనాశ్రిత పాదయుతే
జయజయహే మధుసూదన కామినిధైర్యలక్ష్మీసదా పాలయమాం

### శ్రీ గజలక్ష్మీ స్తోత్రమ్

జయజయ దుర్గతి నాశిని కామిని సర్వఫలప్రదశాస్త్రమయే
రథగజ తురగపదాది సమావృత పరిజన మండిత లోకనుతే
హరిహర బ్రహ్మసుపూజిత సేవిత తాపనివారిణీ పాదయుతే
జయజయహే మధుసూదనకామిని గజలక్ష్మీరూపిణి పాలయమాం

### శ్రీ సంతానలక్ష్మీ స్తోత్రమ్

అయి ఖగవాహిని మోహిని చక్రిణి రాగవివర్ధిని జ్ఞానమయే
గుణగణవారిధి లోకహితైషిణి సర్వసప్త భూషిత గాననుతే !
సకల సురాసుర దేవ మునీశ్వర మానస వందిత పాదయుతే
జయజయహే మధుసూదన కామిని సంతానలక్ష్మి సదా పాలయమాం

### శ్రీ విజయలక్ష్మీ స్తోత్రమ్

జయకమలాసని సద్గతిదాయిని జ్ఞానవికాసిని గానమయే
అనుదిన మర్చిత కుంకుమ ధూపిత భూషిత వాసిత వాద్యనుతే!
కనకధారాస్తుతి వైభవ వందిత శంకర దేశిక మాన్యపదే
జయజయ హే మధుసూదన కామిని విజయలక్ష్మీ సదా పాలయమాం ॥

### శ్రీ విద్యాలక్ష్మీ స్తోత్రమ్

ప్రణత సురేశ్వరి భారతి భార్గవి శోక వినాశిని రత్నమయే
మణిమయభూషిత కర్ణవిభూషిణి శాంతి సమావృత హాస్యముఖే!
నవనిధిదాయిని కలిమల హారిణి కామిత ప్రదాయిని హస్తయుతే
జయజయహే మధుసూదన కామిని విద్యాలక్ష్మీ సదా పాలయమాం ॥

### శ్రీ ధనలక్ష్మీ స్తోత్రమ్

ధిమి ధిమి ధింధిమి ధింధిమి ధింధిమి దుందుభినాద సుపూర్ణమయే
ఘుమ ఘుమ ఘుంఘుమ ఘుంఘుమ ఘుంఘుమ శంఖనినాద సువాద్యనుతే!
వేదపురాణేతిహాస సుపూజిత వైదిక మార్గ ప్రదర్శయుతే!
జయజయహే మధుసూదన కామిని ధనలక్ష్మిరూపేణ పాలయమాం ॥

## కుబేర నామ మంత్రం

ఓం! శ్రీయక్షరాజాయ! సకల సౌభాగ్యదఖండైశ్వర ప్రదాయ! కుబేరాయనమః



## కుబేర మంత్రము

ఓం హ్రీం శం శ్రీ క్లీం యక్షాధిపతయే కుబేరాయ!
ఘోర దారిద్ర్య ధ్వంసనాయ! ద్రీం ద్రీం క్లీం క్లీం భూం భూం
ధన - ధాన్యాధిపతయే! ధన - ధాన్య సమృద్ధిం దేహి
దేహి దాపయదాపయ స్వాహో

## శనైశ్చర గ్రహం : (శనివారం ప్రీతికరం)

### శనైశ్చర గ్రహ శ్లోకం

శ్లో॥ నీలాంజన సమాభాసం – రవి పుత్రం యమాగ్రజం ।
ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరమ్ ॥

### శని స్తోత్రం – (నిత్యనిధి)



శ్లో॥ ఓం నమః కృష్ణాయ నీలాయ శితికంఠ నిభాయచ
నమః పురుషగాత్రాయ స్థూలరోమా శ్రితాయచ
నమో నీలమణిగ్రీవ నిలోత్పల నిభాయచ
నమో నిత్యం క్షుథార్తాయ హ్యతృప్తాయ నమోనమః
నమఃకాలాగ్ని రూపాయ కృతాంతాయ నమోనమః

నమో ఘోరాయ రౌద్రాయ కరాళినే
నమస్తే సర్వభక్షాయ వలీముఖ నమోస్తుతే
సూర్యపుత్ర నమస్తేస్తు కాశ్యపాయ నమోనమః
నమో మందగతే తుభ్యం కృష్ణవర్ణ నమోస్తుతే
తపసా దగ్ధ దేవాయ నిత్యం యోగరతాయచ
జ్ఞానచక్షో నమస్తేస్తు కాశ్యపాత్మజ సూనవే
తుష్టోదదాతి రాజ్యంచ రుష్టో హరతితత్క్షణాత్
దేవాసుర మనుష్యాశ్చ పశువీక్షి మహోరగాః
త్వయా విలోకితా స్సర్వే వ్యమాశు వ్రజంతితే
శరాద్రయ సురాశ్చైవ మునయ సప్త తారకాః
స్థానభ్రష్టా భవంత్యేతే త్వనా ద ృష్టి విలోకితాః
దేశాశ్చ నగర ద్వీపాశ్చైవద్రుమాలతాః
త్వయావి లోకితాస్సర్వే నశ్యంతిచ సమూలత ॥
ప్రసాదం కురుమే సౌరి వరార్థ్యహ ముపస్థితః
అహం రక్షామి సతతం నాత్రకార్యా విచారణా ॥
య ఇదం ప్రాతరుత్థాయ శనివారే విశేషతః
పూజయిత్వా జపేస్తోత్రం తన్య తుష్యతి భాస్కరః ॥



### మృత్యుంజయ మహామంత్రమ్

శ్లో॥ ఓం త్ర్యంబకం యజామహే – సుగన్ధిం పుష్టి వర్ధనం
ఉర్వారుకమివ బంధనాన్ మ ృత్యోర్ముక్షీ యమామృతాత్ ॥

మృత్యుభయం కలిగినప్పుడు ఈ మంత్రమును జపించుట వలన మంచి జరుగును.

## శ్రీ శివస్తోత్రం



శ్లో ॥ వందే శంభుమూమాపతిం - సుర గురం వందే జగత్కారణం
వందే పన్నగ భూషణం - మృగధరం - వందే పశూనాం పతిం ।
వందే సూర్య శశాంక వహ్ని నయనం - వందే ముకుంద ప్రియం
వందే భక్త జనాశ్రయంచ వరదం - వందే శివం శంకరం ॥

# రాహు గ్రహం : (శనివారం ప్రీతికరం)

## రాహు గ్రహ శ్లోకం

శ్లో॥ అర్ధకాయం మహావీరం - చంద్రాదిత్య మర్దనం
సింహికాగర్భ సంభూతం - తం రాహుం ప్రణమామ్యహమ్

## శ్రీ దుర్గాదేవీ స్తోత్రం



శ్లో॥ దుర్గాం భగవతీం దేవీం సంస్మరన్తోన్ పరాజితాం
తయాస్మాకం వరోదత్తో యథావత్సం స్మృతా కిల

శ్లో॥ దుర్గాయై దుర్గపారాయై సర్వకారణాయై
కృష్ణాయై ధూమ్రాయై సతతం నమః

శ్లో॥ సర్వస్వరూపే సర్వేశే, సర్వశక్తి సమన్వితే -
భయేభ్యస్త్రాహినోదేవి దుర్గాదేవి నమోస్తుతే ॥

శ్లో॥ అబలోత్కారణీం - శత్రోస్సాధినీం సర్వ కర్మణాతే
దుర్గాం దుర్గ వినాశాయ పూజయేత్సు ప్రయత్నతః ॥

శ్లో॥ దుర్గమే దుస్తరే వాక్యే భవ దుర్గ వినాశినీమ్
పూజయామి సదా భక్త్యాతాం దుర్గాందుర్గ నాశినీమ్ ॥

శ్లో॥ ఓం రోగా నశేషానపహంసి తుష్టా రుష్టాతు కామాన్ సకలానభీష్టాన్
తామాశ్రితానాం న విపన్నరాణాం త్వామాశ్రితా  హ్యాశ్రయతాంప్రయాంతి

శ్లో॥ ఓం సర్వబాధా ప్రశమనం త్రైలోక్యస్యాఖిలేశ్వరి
ఏవమేవ త్వయాకార్య, మస్మద్వైరి వినాశనమ్

## నాగ నవనామాలు

(పుట్టకు పాలు పోసినపుడు చెప్పుకునే శ్లోకము)



అనంత వాసుకీ శేషం పద్మనాభంచ కంబలమ్
శంఖపాలం ధృత రాష్ట్రం తక్షకం కాళీయం తథా
ఏతాని నవనామాని నాగానాంచ మహాత్మనామ్
సాయంకాలే పఠేన్నిత్యమ్ ప్రాతఃకాలే విశేషతః
తస్య విషభయమ్ నాస్తి సర్వత్ర విజయీ భవేత్

### 4. శ్రీ గరుడ శ్లోకం



కుంకుమాంకిత వర్ణాయ - కుందేందు ధవళాయచ
విష్ణు వాహన నమస్తుభ్యం - పక్షిరాజాయతే నమః

## కేతు గ్రహం : (మంగళవారం ప్రీతికరం)

## కేతు గ్రహ శ్లోకం

శ్లో॥ ఫలాశ పుష్ప సంకాశం - తారకాగ్రహస్త మస్తకం ।
రౌద్రం రౌద్రాత్మకం - ఘోరం తం కేతుం ప్రణమామ్యహమ్ ॥

## గణేశ షోడశనామ స్తోత్రము

శ్లో॥ సుముఖశ్చై కదంతశ్చ కపిలో గజకర్ణకః ।
లంబోదరశ్చవికటో-విఘ్నరాజో గణాధిపః!
(ధూమకేతుర్గణాధ్యక్షః-ఫాలచంద్రోగజాననః!
వక్రతుండ శ్శూర్పకర్ణో-హేరంబస్స్కందపూర్వజః॥

## సంకట నాశన గణపతి స్తోత్రమ్



నారద ఉవాచ :

శ్లో॥ ప్రణమ్య శిరసా దేవం గౌరీ పుత్రం వినాయకమ్
భక్తావాసం స్మరేన్నిత్యమాయుష్కామార్థ సిద్ధయే

శ్లో॥ ప్రథమం వక్రతుండం చ ఏక దంతం ద్వితీయకం
తృతీయం కృష్ణ పింగాక్షం గజ వక్రం చతుర్థకమ్
లంబోదరం పంచమం షష్ఠం వికటమే వచ
సప్త మం విఘ్నరాజం చధూమ్ర వర్ణం తథాష్టకమ్
నవమం బాల చంద్రం చదశమం తువినాయకమ్
ఏకాదశం గణపతిం ద్వాదశం తు వినాయకమ్
దశైతాని నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః
నచ విఘ్న భయం తస్య సర్వ సిద్ధికరం పరమ్
విద్యార్థిల భతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్
పుత్రార్థీ లభతే పుత్రాన్మోక్షార్థీ లభతే గతిమ్
జపేద్గణ పతి స్తోత్రం షడ్భిర్మాసైః ఫలం, లభేత్
సంవత్సరే సిద్ధించ లభతే నాత్ర సంశయః
అష్టానాం బ్రాహ్మణానాం చలిఖిత్వాయ స్సమర్పయేత్
తస్యవిద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః

(ఇతి శ్రీ నారద పురాణే సంకట నాశనం నామ గణేశ ద్వాదశ నామ స్తోత్రం) ఈ స్తోత్రమును కష్టకాలమందు పఠించినచో మంచి జరుగును.

## సూర్యాష్టకము



శ్లో॥ ఆది దేవ నమస్తుభ్యమ్ । ప్రసీద మమభాస్కర ।
దివాకర నమస్తుభ్యమ్ । ప్రభాకర నమోస్తుతే ॥

శ్లో॥ సప్తాశ్వరథమారూఢం, ప్రచండం కశ్యపాత్మజం ।
శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ లోహితం రథ మారూఢం, సర్వలోక పితామహమ్ ।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ త్రై గుణ్యంచ మహాశూరం బ్రహ్మావిష్ణు మహేశ్వరం ।
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ బృంహితం తేజః పుంజంవాయు రా కాశమేవచ ।
ప్రభుస్త్వం సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ బంధూక పుష్ప సంకాశం, హార కుండల భూషితం ।
ఏకచక్ర ధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ తం సూర్యం లోకకర్తారం మహాతేజ ప్రదీపనం ।
మహా పాప హరం దేవం తం సూర్యం ప్రణమామ్యహం ॥

శ్లో॥ తం సూర్యం జగతాం నాథం జ్ఞానప్రకాశ మోక్షజం ।
మహాపాప హరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ సూర్యాష్టకం పఠేన్నిత్యం, గ్రహపీడా ప్రణాశనం ।
అపుత్రో లభతే పుత్రం, దరిద్రో ధనవాన్ భవేత్ ॥

శ్లో॥ ఆమిషం మధుపానంచ యఃకరోతి రవేర్దినే ।
సప్తజన్మ భవేద్రోగీ, జన్మజన్మ దరిద్రతా ॥

శ్లో॥ స్త్రీతైల మధు మాంసాని యేత్యజంతి రవేర్దినే ।
నవ్యాధి - శోక దారిద్ర్యం, సూర్యలోకం చగచ్ఛతి ॥

వాల్మీకి రామాయణంలోని అయోధ్యకాండ 50వ సర్గ పారాయణము చేయవలెను.

ఓం తత్సత్ సర్వేజనా సుఖినోభవంతు

❖❖❖❖❖

# ఢమాల్ ఢమాల్-జమాల్ జమాల్

-శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

నాకు కొత్తగా పెళ్ళయింది--అనే కన్నా--నేను కొత్తగా పెళ్ళి చేసుకున్నాను--అనడం సమంజసమేమో!

నేను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ని. గంత ఎప్పుడూ బొంతనే వరిస్తుంది అన్న నానుడిని అనుసరించి--అవునండీ మరి--డాక్టరు డాక్టరు నే వివాహమాడుతాడు--అయస్కాంత సూత్రం ఇక్కడ వర్తించదు కదా! -- ఇక్కడ భిన్న ధృవాలు ఆకర్షించుకోవు. ఏక ధృవాల మధ్యనే ఆకర్షణ--పుట్టుకు రాదు--కలిపించుకుంటాం. అల్లాగే నేను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ని కనక మరొక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌నే మనువాడాను. నాకు ఏభైవేలు జీతం. ఆమెకి ఏభైవేలు జీతం. అందువల్ల ప్లస్ ప్లస్‌ని చేరితే ధనమే ధనం కదా! ధనధృవాలు మాత్రమే ఆకర్షిత మవుతాయి అన్న విపరీత సూత్రాన్ని ఆమె కూడా నాకన్నా ఎక్కువగా నమ్ముతుంది కనక, 'ఒరేయి మధ్వాచారీ! మనిద్దరం మనువాడదాం' అంది. నేను మహదానందంగా అంగీకరించాను. ఆ విధంగా నేను, ఆమె ఒకటయ్యాం. ఆమెని కూడా మీకు పరిచయం చేస్తాను. ఆమె కుముదవల్లి కూతురు నందిని. కుముదవల్లి కూతురని ఎందుకన్నానంటారా? వారి కుటుంబంలో పురుషస్వామ్య వ్యవస్థ మృగ్యం. అంతా స్త్రీ స్వామ్య వ్యవస్థే! త్రినాథరావు, అదే, కుముదవల్లి భర్త, భార్య కనుసన్నలలో మెలుగుతూ, పత్నియే కదా ప్రత్యక్ష దైవం అని మనస్ఫూర్తిగా భావించి, పొద్దున్న లేవగానే ఆమె చరణారవిందాలని ముద్దాడి, ఆ తర్వాత తన రోజువారీ చర్య ప్రారంభిస్తాడు. ఆ కుముదవల్లి కూతురు నందిని నా సహోద్యోగిని.

మూడు రాత్రులు, ఆషాఢమాసం అన్నిటినీ అధిగమించాక, లలిత లవంగలత, నా నందిని కాపురానికి వచ్చింది. ఆమె కాపురానికి వచ్చిన మొదటి రోజు-- ఇద్దరం ఆఫీసు నించి అలసి సొలసి ఇంటికి చేరుకున్నాం.

'నందినీ! కాస్త కాఫీరా.' అన్నాను అలసటగా.

ఆమె చిన్నగా నవ్వి, 'ఒరేయ్ మధ్వా! నేను కూడా ఆఫీసులో అలిసిపోయి వచ్చాన్రా. నువ్వే కాఫీ కలిపి, నాక్కాస్త ఇచ్చి, మిగిలిందంతా నువ్వే జుర్రెయ్యి' అంది.

నేను కంగు తిన్నాను. అయినా అదేమంత పెద్ద పని అని సమాధాన పడి, మైక్రోఓవెన్ సాయంతో ఇన్‌స్టంట్ కాఫీని రెండు కప్పుల్లో పోసి, ఒకటి ఆమెకి అందించి, రెండోది నేను అందుకున్నాను. ప్రణయ సల్లాపాలతో కాఫీ ఎప్పుడు తాగేసామో నాకే తెలీలేదు.

సరి! తర్వాత 'ఒరేయి నందీ! ఇవాళ వంటేం చేస్తున్నావు?' అనడిగాను/

'ఆమె విచిత్రంగా నాకేసి చూసి, 'నేనా? వంటా? పిచ్చి మధ్వా! వంటింటోకి ఇంతవరకూ అడుగు పెట్టిన దాన్ని కాదు నేను. అందుకని ఆ బాధ్యత కూడా నీదేరా' అంది.

నేను మళ్ళీ కంగు తిన్నాను. అప్పుడే టి.వి.116 ఛానెల్‌లో 'నా ఇంటి వంట' కార్యక్రమం వస్తోంటే, దాన్ని ఫాలో అవుతూ వంట చేసాను. ఆ వంట మేము తిన్నామో లేదో పాఠకుల ఊహాకే వదిలేస్తున్నాను. కాని ఆ కార్యక్రమం చూసాక నా ఆకలి కడుపు నకనక మండిపోయింది. అందుకని కార్యక్రమం చివర వాళ్ళిచ్చిన ఫోన్ నెంబరు చూసి వాళ్ళకి ఫోన్ చేస్తే, వాళ్ళ సిబ్బంది మొత్తం ఒక

ఆదివారం నాడు మా యింటికి విచ్చేసారు. వాళ్ళకి నేను చెప్పిన 'నా ఇంటి వంట' పాఠకుల సౌకర్యార్థం ఇక్కడ వివరిస్తున్నాను. మీరు కూడ జాగ్రత్తగా ఫాలో అవండి.

'నమస్కారమండీ! ఇవాళ మా టి.వి.116 ప్రేక్షకులకి మీరేం వంట చేసి చూపించబోతున్నారు?'

నేను కుండెడు నవ్వు మొహం నిండా పులుముకుని అన్నాను 'ఢమాల్ ఢమాల్-జమాల్ జమాల్' అండీ!

'ఈ పేరు చాలా విచిత్రంగా వుందే!

'ప్రిపరేషన్ అంత కన్నా విచిత్రంగా వుంటుందండీ!'

'అవునండీ మధ్వాగారూ! జనరల్‌గా వంటలు ఆడవాళ్ళు చేసి చూపిస్తారు. ఇవాళ డిఫరెంట్‌గా మీరేమిటి వంటింట్లో దూరారు?' అని అడిగింది యాంకర్ మొహం మూతి వంకర్లు తిప్పి.

'అవునమ్మా. నేటి ఆధునిక హైటెక్ యుగంలో మగాడేమిటి, శక్తిస్వరూపిణి అయిన స్త్రీ ఏమిటి--అందరూ సమానమే. నా భార్య నాతో సమానంగా ఉద్యోగం చేస్తోంది. అందువల్ల గర్భం ధరించడం మినహా మిగిలిన పనులన్నీ ఇద్దరం సమానంగా పంచుకుంటూ వుంటాం.'

'ఓహ్! అమోఘం! మిమ్మల్ని చూసి మా టి.వి.116 ప్రేక్షకులు నేర్చుకోవలసింది చాలా వుంది.'

'అవునండీ!'

'సరే. ఇంక ఈ 'ఢమాల్ ఢమాల్-జమాల్ జమాల్' అన్న వంట ఎల్లా తయారు చెయ్యాలో మా ప్రేక్షకులకి వివరిస్తారా?'

'తప్పకుండానండీ! ముందుగా ఒక అరకిలో బొంబాయిరవ్వ తీసుకుని దోరగా వేయించాలి.'

'అల్లాగేనండీ'

'చూసారా? దోరగా వేగింది కదా? ఇందులో అరకప్పు మైదా, అరకప్పు శనగపిండి, అరకప్పు వరిపిండి వేసి, అందులో ఆరు కప్పుల నీళ్ళు పోసి బాగా కలియబెట్టాలి.'

'ఓహో, ఉండలు కట్టకుండా బాగా కలియబెట్టాలన్న మాట. ఆ తర్వాత?'

'ఇప్పుడు ఇందులో కొత్తిమీర, కరివేపాకు, వేపాకు రెబ్బలు తగినంతగా వెయ్యాలండీ.'

'వేపాకులెందుకండీ?'

'వేపాకు మహత్యం మీకు తెలీదా? అయితే ఆయుర్వేద భిషక్ సనారా అప్పన్న గార్ని అడగండి.'

'ఆయనెవరండీ?'

'ఆయన్నెరగరా? టి.వి.115లో తెల్లవారుజామున వచ్చి ఉపన్యాసాలు దంచుతారండీ'

'ఓహో అలాగా?'

'సరి. ఇప్పుడిందులో మెత్తగా పిసికిన చింతపండు కలపండి.'

'ఆ తర్వాత?'

'ఇందులో ఆరు నిమ్మకాయలు చెక్కలుగా కోసి, గింజలు పడకుండా ఆ రసం పిండండి.'

'బాగుందండీ. తర్వాత?'

'చూసారా, ఎల్లా తయారయ్యిందో? ఇప్పుడు ఇందులో తగినంత ఉప్పు, కారం, మిరియాలపొడి, సాంబారు పొడి, రసం పొడి వేసి బాగా కలియబెట్టండి.'

'వావ్! చాలా డిఫరెంట్‌గా వుందే? ఆ తర్వాత?'

'అందులో వేయించిన అరకప్పు పెసరపప్పు, అరకప్పు మినప్పప్పు, పావుకప్పు శనగపప్పు, పావుకప్పు పుట్నాలపప్పు కలపండి.'

'బాగుందండీ. తర్వాత?'

'అందులో అరకిలో జీడిపప్పు వేయించి, మిక్సీ చేసి, ఆ జీడిపప్పు పొడిని కలపండి.'

'వావ్! జీడిపప్పు అంటే నాకు భలే ఇష్టమండీ.'

'ఈ మిశ్రమాన్ని పొంగు వచ్చేదాకా బాగా మరగబెట్టండి.'

'వావ్! చాలా గమ్మత్తుగా వుందండీ. ఇప్పుడేం చెయ్యాలండీ"

'ఇందులో నాలుగు కేరెట్ ముక్కలు, కొద్దిగా పంచదార వేసి కలపండి.'

'అరెరే! చాలా గమ్మత్తుగా వుందే? ఊ-- ఆ తర్వాత?'

'వేరే ఒక గరిటె తీసుకుని అందులో నూనె పోసి తగినంత వేడి చేసి అందులో ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండు మిరపకాయలు, పచ్చి మిరపకాయలు వేసి వేయించి ఆ పోపు ఇందులో కలపండి.'

'వావ్! నాకు చాలా ఉత్కంఠగా వుంది. ఆ తర్వాత?'

'ఇందులో అల్లం, వెల్లుల్లి పేస్ట్ కూడా కలపండి.'

'ఊ...బాగా తయారవుతోందండీ.'

'ఇందులో మిఠాయి రంగు నాలుగు చెమ్చాలు కలపండి. ఆ తర్వాత చల్లారనివ్వండి.'

'మధ్వాగారూ! ఇది చల్లారడానికి కాస్త సమయం పడుతుంది కదా? ఈ లోపుగా మా ప్రేక్షకులకి మీరేమన్నా చిట్కా చెబుతారా?'

'తప్పకుండానండీ. అందరికీ ఎప్పుడో ఒకప్పుడు ఒళ్ళు దురద పెడుతుంది కదండీ?'

'అవునండీ. నాక్కూడా ఆ ప్రోబ్లెం వుంది. అయితే ఏం చెయ్యాలండీ?'

'బాగా గోళ్ళు పెంచుకోండి. ఎక్కడ దురద పెడితే అక్కడ బరా బరా, బర బర బర బరా గోకేసుకోండి. దెబ్బకి దురద తగ్గిపోతుంది.'

'హ హ హ...మీరు చాలా హాస్యప్రియులండీ!'

'హాస్యమా, నా బొందా? దురద పెడితే గోక్కోకుండా దురద తగ్గుతుందండీ?'

'అవును సుమండీ. ఇది మాకెవరికీ తట్టలేదు. ప్రేక్షకులూ! వింటున్నారా? మీకు ఒంటి మీద ఎక్కడన్నా దురద పెడితే చక్కగా గోళ్ళు పెంచుకుని, ఆ దురద పెట్టే చోట బరా బరా, బర బర బర బరా గోకేసుకోండి. అంతే! దెబ్బకి దురద మాయం!'

'నేను హాస్యప్రియుడినన్నారు కదా? ఇంకో చిట్కా కూడా చెప్పమంటారా?'

'అంతకన్నానా? తప్పకుండా చెప్పండి.'

'ప్రతి ఇంట్లోనూ దోమల బాధ ఎక్కువగా వుంటోంది కదా?'

'అవునండీ.'

'సెంటు రాస్తే దోమలు కుట్టవండీ.'

'అరె! ఇది మాకెవరికీ ఇంతవరకూ తెలీదే? విన్నారా ప్రేక్షకులూ! ఎంత అద్భుతమైన చిట్కాయో! సెంటు రాసుకుంటే దోమలు కుట్టవని మన మధ్వాగారు చెబుతున్నారు.'

'మీరు పొరబాటుగా చెబుతున్నారు. నేను 'సెంటు రాసుకుంటే' అని చెప్పలేదు.'

'మరి?'

'సెంటు రాస్తే అని చెప్పాను. ప్రతి దోమని జాగ్రత్తగా పట్టుకుని దాని రెక్కలకి సెంటు రాస్తే అది ఆ సువాసనకి మైమరిచి మనల్ని కుట్టకుండా వెళ్ళిపోతుంది.'

'హ హ హ! బాగా చెప్పారండీ. సరే. ఇంక ఇది చల్లారినట్టుంది. ఇప్పుడేం చెయ్యాలండీ?'

'చెయ్యడానికేముంది? ఈ గిన్నెలో వున్నదంతా దొడ్లోకి తీసుకెళ్ళి పెంటకుప్ప మీద పారబోసి, తూర్పు వైపుకి తిరిగి దణ్ణం పెట్టుకుని, ఇంకెప్పుడూ చేతకాని వంట జోలికి పోనని, చెవులు పట్టుకుని, అమ్మ మీద, నాన్న మీద ప్రమాణం చేసి, పెళ్ళాన్ని తీసుకుని, ఏదైనా స్టార్ హోటల్‌కెళ్ళి, ఎవరిక్కావలసింది వాళ్ళు ఆర్డరిచ్చి, హాయిగా తినేసి, బిల్లు మాత్రం ఆవిడ ఇవ్వదు కనక మనమే ఇచ్చేసి, ఆనక ఇంటికొచ్చేసి, కాస్త భావనల్లం నోట్లో వేసుకుని, ఎందుకంటే, ఆ హోటల్ తిండి సరిగ్గా అరగదు కదా, అందుకని---,

ఆనక ఏ.సి. ఆన్ చేసుకుని, ఆవిడ చీర మార్చుకుని వచ్చేలోపున అర్జంటుగా నిద్రకి ఉపక్రమించెయ్యాలి. లేకపోతే ఆవిడగారు తీసుకునే క్లాసు వింటే, మరిక నిద్ర రాదు కదా?

❖❖❖❖❖

# న్యాయపోరాటం

-శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

ఉదయాన్నే జయలక్ష్మి స్నానం చేసి ఇల్లు, దేవుడి గది శుభ్రం చేసి, పూజ చేసి, రాత్రి కిరాణాకొట్టు నించి తెప్పించిన సరుకుల్లో కొబ్బరికాయ తీసి కొట్టింది. అది కుళ్ళింది. వెంటనే ఆ కొబ్బరికాయ షాపుకి తీసికెళ్ళి, ఇది కుళ్ళింది, ఇంకోటిమ్మంది. షాపువాడు ఇవ్వనన్నాడు. లోపల కుళ్ళిందో, లేదో మాకేం తెలుస్తుంది, కుళ్ళితే మా తప్పా? అని వాదించాడు. ఆ షాపువాడితో గొడవ పడింది. చుట్టూ అందరూ మూగారు. పొద్దున్నే బేరాలు ఆగిపోతున్నాయని, ఆవిడ బాధ పడలేక ఇంకో కొబ్బరికాయ ఇచ్చి పంపాడు. ఇంటికొచ్చి, ' అపరాధం మన్నించు స్వామీ, ఇంకో కొబ్బరికాయ తెచ్చాను.' అంటూ కొబ్బరికాయ కొట్టి, నైవేద్యం పెట్టింది. ప్రతి శనివారం ఆంజనేయస్వామి పూజ చేసి కొబ్బరికాయ కొడుతుంది. ఆ రోజంతా ఉపవాసం వుండి, రాత్రి టిఫిన్ చేస్తుంది. ఏ సరుకు కొన్నా అందులో తేడా వస్తే, వెంటనే షాపుకెళ్ళి గొడవ చేసి, పీక పిండెట్టి వసూలు చేస్తుంది. అందరూ ఆమె నోటిధాటికి జడిసి, "అమ్మా, తల్లీ, నీకో నమస్కారం." అంటూ ఆమె అడిగింది ఇచ్చేస్తారు. జయలక్ష్మి షాపుకొచ్చిందంటే చాలు, అందరూ హడిలిపోతారు. తప్పుతూకం తూచినా, సరుకు సరిగా లేకపోయినా, ఏ పిండి గాని, పప్పులు గాని పుచ్చిపోయి, నిలవ్వొచ్చినా గొడవ గొడవ చేసేస్తుంది. "ఏమయ్యా! నేనిచ్చిన డబ్బులో తేడా వుంటోందా? కావాలంటే ఒక రూపాయి ఎక్కువ తీసుకో గాని, ఇల్లా పుచ్చిపోయిన పప్పులు అమ్మకు." అని నిలేసి అడుగుతుంది. ఆమె గొడవకి అందరూ మూగుతారు. వచ్చే బేరాలు కూడా రావని, మంచి సరుకు లేకపోతే లేదని చెప్పేస్తారు. ఆవిడ రాగానే మంచి సరుకు ఇచ్చి వెంటనే పంపేస్తారు. ఇలా ఏ విషయంలో అన్యాయం జరిగినా క్షమించదు, సహించదు.

ఒకసారి టైలరు అమ్మాయి జాకెట్టు సరిగ్గా కుట్టలేదని డబ్బు ఇవ్వలేదు. ముందర సరిపోయిందో లేదో చూస్తానని చెప్పి, చాలకపోతే, జాకెట్టు సరిగ్గా కుట్టలేదని ఆ జాకెట్టు అక్కడే వదిలేసింది. ఇంకెప్పుడిచ్చినా, 'అమ్మా, తల్లీ! నీకు నేను కుట్టలేను పొమ్మంది. అలా టైలరమ్మాయికి విరోధి అయింది జయలక్ష్మి. ఒకసారి కూరల మార్కెట్ కి వెళ్ళి కూరలు తెచ్చింది. కిలో టోమేటోలు కొంది ఊరగాయ చేద్దామని. తీరా బేగ్ లో టోమేటోలు లేవు చూసుకుంటే. టోమేటోలకి డబ్బిచ్చింది. కానీ కూరలతను టోమేటోలు వేయలేదు. మళ్ళీ మార్కెట్ కి వెళ్ళి టోమేటోలు వెయ్యలేదంటూ అతనితో గొడవ పడింది. వాడు వేశానని అడ్డంగా అబద్ధమాడాడు. పోలీసు రిపోర్టు ఇస్తానంది. జనం మూగారు. ఇంక తప్పించుకోలేక టోమేటోలు ఇచ్చి పంపాడు. ఇలా ఎక్కడన్నా తేడా వస్తే పోతే పోనీ అని ఊరుకోకుండా న్యాయపోరాటానికి దిగుతుంది. కొంతమంది ఆవిడ చేసే పోరాటాన్ని సమర్థిస్తూ నీలా అందరూ వుంటే ఇలాంటి అన్యాయాలు జరగకుండా కొంతయినా ఆపవచ్చు, కాని అందరూ మనకెందుకులే అని ఊరుకోబట్టే అక్రమార్కుల ఆటలు యథేచ్ఛగా సాగుతున్నాయి అంటారు. జయలక్ష్మి మార్కెట్ కి వస్తోందంటే కాలు, షాపులవాళ్ళు హడిలిపోతారు. ఆవిడ రాగానే ఆమె అడిగిన సరుకులు ముందర ఆవిడకిచ్చేసి పంపేస్తారు. ఆవిడ ఇల్లు బజారు వెనక వీధిలోనే వుంది. కాబట్టి చీటికి మాటికి నడిచొచ్చి కావల్సిన సరుకులు తెచ్చుకుంటుంది. నెలవారీ సరుకులైతే కిరాణాషాపుకి ఫోను చేసి సరుకుల లిస్టు చెబుతే సరుకులన్నీ లిస్టు రాసి జాగ్రత్తగా ఇంటికి పంపిస్తారు. అసలే ఆవిడంటే చచ్చేంత భయం అందరికీ. న్యాయంగా పోరాడుతుందే గాని ఆవిడ చాలా మంచిది. పెట్టేటప్పుడు పనివాళ్ళకి బాగా పెడుతుంది. దానధర్మాలూ బాగా చేస్తుంది. కానీ ఆవిడ మంచితనం కన్నా, ఆమె చేసే న్యాయపోరాటం వల్లే, ఆమెకి గయ్యాళి అన్న పేరు స్థిరపడిపోయింది.

ఆవిడ పెట్టే న్యాయపరమైన ఆంక్షలకి పనిమనుషులు కూడా ఎక్కువ రోజులు చెయ్యరు. రెండురోజులు మించి మానితే నాగాలు కడుతుంది. నిర్ణయించుకున్న ప్రతిపనీ చెయ్యాల్సిందే. ఏమాత్రం పని చెయ్యకుండా వెళిపోయినా ఊరుకోదు. అక్కడికీ భర్త రఘురాం చెబుతూనే వుంటాడు. 'ప్రతి చిన్న విషయానికి న్యాయం, ధర్మం అంటూ పోరాటాలు సాగిస్తే ఆఖరికి మనకెవ్వరూ మిగలరు. అవసరమైతే సాయం చేసేవాళ్ళు కూడా వుండరు జయా. మొన్న ఎలక్ట్రీషియన్ వచ్చినప్పుడు ట్యూబ్ లైట్ వెలగడం లేదు, చూడమంటే, డైనింగ్ టేబుల్ కుర్చీ ఎక్కాడని, అది ఎక్కద్దు, నిచ్చెన వుంది, వేసుకోమని చెప్పావుట. అతనికి కోపమొచ్చి, మొన్న ట్యూబ్ పోయింది, రమ్మంటే రానన్నాడు.'

'ఇందులో నేనేం తప్పు అన్నాను? డైనింగ్ టేబుల్ కుర్చీ ఎక్కుతారా? దానికి వాడి కాళ్ళ మట్టి అంతా అంటుకుని, కడిగినా పోలేదు. ఆదివరకేదో పనికొచ్చినప్పుడు, ప్లాస్టిక్ స్టూలెక్కితే అదికాస్తా విరిగిపోయింది. చెక్కస్టూలుంది, నిచ్చెనుంది. అది వేసుకోవచ్చుగా? అవి ఇచ్చేలోగానే వచ్చేసి ధ్వంసం చేసేశాడు. ఒకసారి డైనింగ్ టేబులు ఎక్కేసి బల్బులు పెట్టేస్తున్నాడు. స్క్రూడ్రైవర్లు అవీ నోట్లో పెట్టి,ఆ ఎంగిలివి టేబులు మీద పెట్టాడు. ఇలాంటి అశుభ్రమైన పనులు చూస్తూ చూస్తూ ఎలా ఊరుకోవాలి? నేనేమీ అన్యాయంగా ఎవరిపట్లా ప్రవర్తించటల్లేదు. ఎవర్నీ చెడుగా పల్లెత్తు మాటా అనటల్లేదు. ఐనా నన్నెందుకు ఆడిపోసుకుంటారు? చూసూచూస్తూ ఇలాంటివి నేను సహించలేను. నేను చెప్పేదాంట్లో అన్యాయమేముందో నాకర్థం కాదు. ఇక కూరల మార్కెట్ కి గాని, సూపర్ మార్కెట్ కిగాని వెళ్తే, వేలు నాలిక్కి అద్ది, ప్లాస్టిక్ కవర్లు తీసి సరుకులు అందులో వేస్తారు. అలా ఎంగిలి చెయ్యద్దంటే కోపం. పైగా ఇందులో తప్పేముందని అడుగుతారు. ఆఖరికి ఆ సరుకులు తీసుకోకుండా వదిలేసి వచ్చేయడం జరుగుతోంది. ఆఖరికి దేవుడికి పువ్వులు కొందామంటే కూడా కవరు ఎంగిలి చేసి తీస్తారు. తినేదేమన్నా ఎంగిలి చేసిస్తే నువ్వు తింటావా? అలా ఏదీ ఎంగిలి చేయకూడదు, నోటితో కవర్లు తియ్యద్దు అంటే, ఒక పిచ్చిదాన్ని చూసినట్లు చూసి, పోమ్మా, పో, నువ్వేం కొనద్దులే పొమ్మంటారు. నన్నో వింతమృగాన్ని చూసినట్లు చూస్తారు. నేనన్నదాంట్లో తప్పేముందో నాకర్థం కాదు. అన్యాయంగా వాళ్ళనేమీ అనలేదు.'

'ఇక్కడ న్యాయాన్యాయాలతో పనిలేదు జయా. ఇప్పటి దేశకాల పరిస్థితినసుసరించి, ఎన్నో మార్పులొచ్చాయి. కాలానుగుణంగా మనుషుల మనస్తత్వాలూ మారిపోతున్నాయి. మంచి, చెడు తారతమ్యాలు ఇప్పుడెవరికీ అక్కర్లేదు. తెలియదు కూడా. నీకు అంటే అప్పటి పెద్దవాళ్ళు ఏది తప్పో, ఏది మంచో తెలియపర్చారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ఎలా వుండేవో, ఆనాటి మన పెద్దలు చెప్పారు కాబట్టి మనకి తెలుసు. అందుకే ఈనాటి వాళ్ళు ఏ చిన్నతప్పు చేసినా తట్టుకోలేక పోతున్నాం. ఇప్పటి తరం వాళ్ళకి చెప్పేవాళ్ళు లేరు. చెప్పినా వినేవాళ్ళెవరు? వింతగా చూస్తారు. ఇప్పుడందరి ఆలోచనావిధానం మారిపోయింది. ఒకప్పుడు చెడు, అన్యాయం అనుకున్నది ఇప్పుడవే మంచిపనులు. వాళ్ళు చెప్పేదే వేదం. నువ్వేం చెప్పినా వాళ్లతలకెక్కదు. నీదే తప్పంటారు. ఆఖరికి నీకూ మనశ్శాంతి వుండదు. అందుకే ఎవరితోనూ వాదనలు పెట్టుకోకు. అప్పటి సినిమాలలో కూడా నీతి, న్యాయం, ధర్మం, మర్యాద, ఆత్మీయతా, ప్రేమానుబంధాలు తెలియజెప్పే కథలు వుండేవి. ఇప్పుడవి లేవు.

ఇక్కడ చుట్టుపక్కల షాపుల్లో, ఇరుగుపొరుగు వాళ్ళు, పనివాళ్ళు నువ్వో గయ్యాళివని, నీతో నెగ్గడం కష్టమని ప్రచారం చేస్తున్నారు తెలుసా? ఈ ప్రచారాలు పనివాళ్ళు, ఇరుగుపొరుగువాళ్ళు మాత్రమే చేస్తారు. రెండురోజుల్నించి పనమ్మాయి ఎందుకు రావటల్లేదో తెలుసా నీకు?'

'ఎందుకుట?'

'నోట్లో వేళ్ళు పెడితే, ఆ ఎంగిలిచేత్తో గిన్నెలు తోమకు, అంటూ చేతులు శుభ్రంగా కడుక్కోమన్నావుట. టిఫిను ప్లేట్లో పెట్టకుండా, ప్లేస్టిక్ కవర్లో పెట్టిచ్చావుట. 'మేమేం అంటరానోళ్ళామా? గిన్నెలు తోమితే పనికొస్తాది గాని, మా చేతికి టిఫిను ఇవ్వకూడదా?' అని అడిగింది. నోట్లో వేళ్ళు పెట్టద్దంటావుట. మట్టికాళ్ళతో లోపలికి రావద్దంటావుట. ఇల్లు సరిగ్గా తుడు అంటావుట. జిడ్డు పోలేదని, పాల అట్టలు పోలేదని తోమిన గిన్నెలే మళ్ళీ మళ్ళీ తోమిస్తావుట. వాళ్ళ పిల్ల సోఫాలో చొంగ కారుస్తూ, బిస్కట్ తింటూ అదంతా సోఫాకవర్లకంటించిందని అవన్నీ తడిపించావుట. బట్టలుతుకుతే, సబ్బు పోలేదు, మళ్ళీ జాడించమంటావుట. 'చేసిన పనే మళ్ళా మళ్ళా చేయిస్తాది ఆ యమ్మ, నాలుగిళ్ళు చేసుకునేదాన్ని, ఒక్కింటికాడే నాలుగు గంటలుంటే, ఇంటికెప్పుడెల్లాల, ఏ అమ్మగారూ నన్నేమనరయ్యా. రాజమ్మా నువ్వు పని బాగా చేస్తావు, నువ్వే కావాలంటారయ్యా. ఆంటీ, సెల్లుపోను చారిజింగు పెట్టమంటే, ప్లగ్గు పని చెయ్యటం లేదంటారు. ఒకపాలి ఊళ్ళో మా యమ్మకి పోను చెయ్యాలా, పోను నెంబరు కలపమంటే, పోను డెడ్డయింది, పని చేయటల్లేదన్నారయ్యా. నీ కాల్మొక్కుతా, ఆ యమ్మింటో నేను చెయ్యలేనయ్యా. నేనే కాదు, ఎవరూ చేయలేనంటున్నారు.'

'పోనీలెండి, అలాంటి పనమ్మాయి లేకపోవడమే మంచిది. పైగా అందరికీ లేనిపోనివి చెప్పి, ఎవర్నీ చెయ్యనివ్వకుండా చేస్తోంది. అంత అశుభ్రమైన పనమ్మాయిని, అబద్ధాలు చెప్పేదాన్ని ఎక్కడా చూడలేదు. పైగా దొంగబుద్ధి కూడా వుంది. మంచం మీద పెట్టిన పర్సు కొట్టేసింది. అందులో రెండువందల నోట్లు, మందు చీటీలు వున్నాయి. అడిగితే దొంగతనం అంటగడతావా అంటూ పెద్దగా దెబ్బలాడి, వీధిలో అరుచుకుంటూ పోయింది.'

ఇంతలో అరవక్లాసు చదువుతున్న పదేళ్ళ కూతురు, సౌమ్యని తెలుగులో మాట్లాడినందుకు టీచరు కొట్టిందట. ఏడ్చుకుంటూ వచ్చింది.

'చూడమ్మా, నువ్వు తెలుగులో మాట్లాడు, తెలుగులో మాట్లాడు అంటూ ప్రాణాలు తోడేస్తావు. టీచరు ఎలా కొట్టిందో చూడు.' అంటూ చెయ్యి చూపించింది. చెయ్యంతా బొబ్బలెక్కింది. జయలక్ష్మి చలించిపోయింది. బాధతో వెళ్ళి టీచరుతో పోట్లాటకి దిగింది. 'నీ పిల్లకి చదువు చెప్పను, పొమ్మంది' టీచరు. ప్రిన్సిపాల్ కి రిపోర్ట్ చేస్తే ఎలాగో గొడవ సర్దుబాటు చేసి, ప్రిన్సిపాలు కూడా ఇంగ్లీషులోనే మాట్లాడాలని తీర్పిచ్చింది. రేపు ఉద్యోగాల్లో కూడా ఇంగ్లీషు అవసరం కదమ్మా? పిల్లల భవిష్యత్తు కోసమే కదా, ఇంగ్లీషులో మాట్లాడమంటున్నాం?' అంది.

'మాతృభాష తెలుగులో మాట్లాడడం కూడా నేరం కింద పరిగణించి, పిల్లల్ని కొట్టడం మంచి పనేనా? అమెరికా, ఆస్ట్రేలియాలలో పిల్లలకి తెలుగుబడులు ఏర్పాటు చేసి, మన తెలుగు భాషను చక్కగా నేర్పిస్తున్నారు. ఇక్కడేమో తెలుగులోనే మాట్లాడద్దంటారు!'

'అమ్మా, మీతో వాదించలేను. మీ పిల్లని ఈ స్కూల్లో చదివిస్తే చదివించండి. లేకపోతే టి.సి.ఇచ్చేస్తా. వేరే చోట చదివించుకోండి.' అంది.

ఇంకో చోట కూడా ఇదే సమస్య ఎదురువుతుంది కదా అని నోరు నొక్కుకుని మౌనంగా ఊరుకుంది జయలక్ష్మి.

పక్కింటివాళ్ళ పనమ్మాయి చెత్తంతా జయలక్ష్మి ఇంటిముందు వేస్తుంటే చూసి సహించలేక పోయింది. ఇక్కడ పడెయ్యద్దన్నందుకు ఆ పనమ్మాయి, ఇంటిగలామె పెద్ద గొడవ లేవదీసారు. తనన్న దాంట్లో తప్పేమిటో అర్థం కాలేదు జయలక్ష్మికి. చెత్తబ్బాయి వారం రోజుల్నించీ రావటల్లేదు. వీళ్ళ ఇల్లు చివరగా వున్నందువలన ఆ చెత్తంతా వీళ్ళింటి ఎదురుగా వేసేస్తారు. ఇక దోమలు, ఈగలు అన్నీ వీళ్ళింటి ముందే తచ్చాడతాయి. భయంకరమైన వాసన. చెత్తబ్బాయేమో సరిగ్గా రాడు. వచ్చినా చిన్న డబ్బా తెచ్చి, అందులో చెత్త వంపుకుంటాడు. సగం చెత్త కిందే పడుతుంది. తియ్యమంటే వాడికి

కోపం. గట్టిగా దెబ్బలాడతాడు. ఇండియాలో పెద్ద సమస్య చెత్త సమస్యే. ఇది ఒకళ్ళ తప్పనీ అనలేం. ప్రభుత్వాలు చాలా విషయాల్లో కఠినంగా ఏదీ అమలు చెయ్యవు. అన్నీ నోటిమాటలే. ఆ మధ్య ప్లేస్టిక్ కవర్లు వాడద్దన్నారు. కానీ దానికి ప్రత్యామ్నాయం ఇంకోటేదీ చెప్పలేదు. అదీ సరిగ్గా అమలు కాక, మళ్ళీ ప్లేస్టిక్ కవర్లనే వాడుతున్నారు. ఇది సరిగ్గా అమలు చెయ్యకపోగా, దాని ఫలితంగా ఇప్పుడు సూపర్ మార్కెట్లలో కవరుకి రెండు రూపాయలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వాలే అలా వుంటే ప్రజలింకెలా వుంటారు? యధారాజా తథాప్రజా అన్నట్లుంటారు.

ఆ మధ్య ఆస్ట్రేలియాలో రెండేళ్ళు వున్నారు. రోడ్లమీద ఒక్క చిత్తుకాగితం వుండదు. ఇక్కడిలా ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు వుండవు. చెత్త వెయ్యడం కోసం ఇంటింటికి మునిసిపాల్టీ వాళ్ళే చక్రాలున్న రెండు పెద్ద ప్లేస్టిక్ డ్రమ్ములు ఏర్పాటు చేస్తారు. ఒకదాంట్లో కూరగాయతొక్కలు లాంటి తడి చెత్త, రెండవదాంట్లో కాగితాలలాంటి పొడి చెత్త వెయ్యాలి. వారం వారం పెద్ద వేను వస్తుంది. ఆ వేను వచ్చినరోజు ముందరే ఈ చెత్తడబ్బాలు జరుపుకుంటూ వెళ్ళి ఇల్లుగలవారు రోడ్డు మీద పెడతారు. వేను వచ్చి మిషను సాయంతో డబ్బాలలోని చెత్త వేనులో వేసుకుంటుంది. తర్వాత ఆ చెత్తడబ్బాలు ఈడ్చుకుంటూ తెచ్చి ఎవరికి వారు ఇంటిముందు జరుపుకుంటారు. ఇక్కడిలా వాటినెవరూ దొంగిలించరు. అక్కడ పాతపేపర్లు, పాలకవర్లు, పాత ఇనపసామాన్లు దాచుకోరు. ఎవరూ కొనరు. అన్నీ పడేయాల్సిందే. ఫ్రిజ్, సోఫాసెట్లు, టి.వి.లు పాడయిపోతే రోడ్డు మీద పెట్టేస్తారు. తరవాత మునిసిపాల్టీవాళ్ళు వేనులో తీసుకుపోతారు. ఇండియాలో ఐతే చెత్త వేసుకోడానికి అల్లాంటి ఏర్పాట్లు వుండవు సరికదా, పాత బకెట్లో గాని, ఇనపడబ్బాలో గాని వేసిపెడితే, అవికూడా ఎత్తుకుపోయి, పాతసామాన్ల షాపుకి తీసికెళ్ళి అమ్ముకుంటారు. పొద్దున్నే రోడ్లమీద తిరుగాడుతూ సాక్షాత్కరిస్తారు చెత్తకాగితాలు, ఇనపముక్కలు ఏరుకునేవారు. చూసుకోకపోతే గేటు తీసుకుని, లోపలికి వచ్చి ఏదుంటే అది పట్టుకుపోతారు. అప్పట్నించే మొదలవుతాయి, చిన్న దొంగతనాల దగ్గర్నించి, బేంకు దొంగతనాల వరకు. దొంగతనాలు చేసేవారికి అబద్ధాలు ఆడడం కూడా సహజగుణం. ఇక్కడ బుకాఃయించే వాళ్ళే కాలరెగరేసుకుంటూ బతికేస్తారు. వాళ్ళు బతకనేర్చిన వాళ్ళు. నేరగాళ్ళకి కఠినశిక్షలు లేవు కాబట్టే, అలాంటివాళ్ళ ఆటలూ సాగుతున్నాయి. యదార్థవాదీ లోకవిరోధీ అని, యదార్థం మాట్లాడేవాళ్ళకి, నీతి నియమాలు పాటించేవాళ్ళకి రోజులు కావు. ఆస్ట్రేలియాలో చేతులకి గ్లౌస్ వేసుకుని సరుకులు ఇస్తారు. నోటితో తడి చేసి కవర్లు తియ్యరు. మన మంత్రులు ఇతర దేశాలు వెడతారు గాని, అక్కడ చెత్త తీసికెళ్ళే విధానం గాని, ట్రాఫిక్ ని నియంత్రించే విధానం గాని, ఇక్కడ అమలు చేస్తే బాగుంటుంది. కానీ చెయ్యరు. అక్కడ్ణించి ఫేషన్లయితే నేర్చుకుంటున్నారు. నేర్చుకుని ఇక్కడివాళ్ళు మన సంప్రదాయమైన దుస్తులు వదిలేసి, అసభ్యకరమైన వస్త్రధారణ చేస్తున్నారు.

పక్కింటి వాళ్లమ్మాయి ఒకసారి జుట్టు విరబోసుకుని, టైట్ ఫేంటు, షర్టు వేసుకుని గుడికి వచ్చిందని గుడికి ఇలా రాకూడదమ్మా అని చెప్పినందుకు పెద్దగా దెబ్బలాడింది. ఇంట్లో తల్లి కూడా తప్పని చెప్పకపోగా, జయలక్ష్మిదే తప్పన్నట్లు మాట్లాడి, ఆ కక్షతో వాళ్ళింట్లో చెత్తంతా వీళ్ళ గుమ్మంలో పొయ్యడం మొదలెట్టింది.

వీళ్ళింటి పక్కన ఖాళీ స్థలం వుంటే, ఎదర మందులకంపెనీవాళ్ళు ఆ స్థలం కొని, జనరేటరు పెట్టారు. కరెంటు పోయినప్పుడల్లా ఆ జనరేటరు మోత, పొగ వీళ్ళకొస్తాయి. తియ్యమంటే తియ్యరు. పోలీసు రిపోర్టు ఇస్తే, పోలీసులు, పొల్యూషను కంట్రోలు బోర్డు వాళ్ళు వచ్చి చూశారు. వాళ్ళకి లంచాలిచ్చి పంపేశారు. ఆ పొగ, జనేటరు చప్పుడు అలాగే వుంది. పేదవాని కోపం పెదవికి చేటు అన్నట్లు, ఏమీ చెయ్యలేక జయలక్ష్మిఆ ధ్వనికాలుష్యాన్ని, పొగ కాలుష్యాన్ని అలవాటు చేసేసుకుంది.

ఒకసారి వాళ్ళ అక్కకూతురు రవళిని వాళ్ళ అత్తామామలు, భర్త బాధలు పెడుతున్నారని, అదనపు కట్నం తెమ్మని వేధిస్తున్నారని, 'అక్కా, నువ్వోసారి రా, వచ్చి మాట్లాడు, లేకపోతే నేను చచ్చిపోతా.' అంటూ ఫోను చేస్తే వెళ్ళింది. 'సరే, నాతో

రా, కొన్నాళ్ళుండు, ఒకసారి ఇచ్చాంగా, మళ్ళీ మళ్ళీ కట్నాలు, కానుకలు అంటూ ఎలా ఇస్తాం?' అన్న పాపానికి, ఐతే మీ చెల్లిని మీ ఇంట్లోనే వుంచుకోండి.' అంటూ పంపేశాడు ఆ మొగుడు. తర్వాత కాళ్ళా వేళ్ళా పడి, బతిమాలి, నచ్చజెప్పి, వాళ్ళడిగిన డబ్బిచ్చి అత్తారింటికి పంపారు. అప్పట్నించీ వాళ్ళకి తను శత్రువు అయిపోయింది. అందరి సంసారాలు కూలుస్తావంటూ నానామాటలూ అన్నారు.

ఒకసారి ఒక పనమ్మాయి మొగుడు తాగొచ్చి కొట్టాడని, శరీరం నిండా వాతలొచ్చి, బొబ్బలెక్కితే, ఏడ్చుకుంటూ వచ్చింది. ఆ అమ్మాయి మీద జాలిపడి, ఇంటికెళ్ళకు, వీధిగదిలో వుండమని వేడి వేడి అన్నం వండి పెట్టింది. చాప, దుప్పటి ఇచ్చి పడుకోమంది. ఆ రాత్రంతా పడుకున్నందుకు, మర్నాడు దాని మొగుడొచ్చి, ఇక్కడెవరితో రంకు సాగిస్తున్నావంటూ చాలా అసభ్యంగా మాట్లాడి దాన్ని తీసుకుపోయాడు. 'మాలో మాకు సవాలక్ష గొడవలుంటాయి. మీరు మా గొడవల్లో తల దూర్చకండమ్మా. మొగుడు, పెళ్ళాలన్నాక ఏవో గొడవలుంటూనే వుంటాయి. అయ్యగారు, మీరు పోట్లాడుకోరా? కోపమొస్తే మీరు ఎవరింటికన్నా వెళ్ళిపోగలరా?' అంటూ ఆ పనమ్మాయి ఎదురు దెబ్బలాడింది. మంచికి పోతే చెడు ఎదురయింది. ఇంక వాళ్ళ సంసారవిషయాల్లో ఎవరి తప్పున్నా తలదూర్చకూడదనుకుంది. మొగుడు పెళ్ళాలు వాళ్ళలో వాళ్ళు ఎంత కొట్టుకు చచ్చినా, చంపుకున్నా, నరుక్కున్నా కల్పించుకోడమంత బుద్ధితక్కువ పని ఇంకోటుండదు.

*******************************

ఇప్పుడు జయలక్ష్మికి వైరాగ్యస్థితి వచ్చేసింది. భర్తే నచ్చజెప్పాడు. 'కవర్లు నోటి ఎంగిలి చేసి తియ్యద్దని, పనిమనిషిని నోట్లో వేళ్ళు పెట్టద్దని, మట్టికాళ్ళతో ఇంట్లో నడవవద్దని ఏమీ చెప్పకు. సరుకులు నేనే తెస్తాను. టైలరమ్మాయి జాకెట్టు సరిగ్గా కుట్టకపోతే మళ్ళీ ఇంకో గుడ్డ కొనుక్కుని, ఇంకో టైలరమ్మాయికిచ్చుకో. డబ్బు పోతే పోయింది. అందరితో దెబ్బలాడి మనశ్శాంతిని పోగొట్టుకోకు. పక్కవాళ్ళు చెత్త వేస్తున్నారని నోరు పారేసుకోకు. చెత్తబకెట్టు దొంగిలించావని చెత్త అబ్బాయిని ఏమీ అడక్కు. వాడు మానేస్తే మనకే నష్టం. డబ్బు పోతే పోయింది. ఇంకో చెత్తడబ్బా కొనుక్కో. పక్క జనరేటరు చప్పుడు వస్తోందని, పొగ వస్తోందని పోలీసుల దాకా వెళ్లకూడదు. ఆ ధ్వనికాలుష్యానికి తలనెప్పి వస్తోందని, ఫోన్లు వినబడటం లేదని గొడవ చేయకు. తలుపులేసుక్కూర్చో. నువ్వే మారాలి జయా! వాళ్ళు మారరు. మన పాప ఇంగ్లీషులోనే మాట్లాడినా ఊరుకో. మన స్కూళ్ళు, టీచర్లు, మన ప్రభుత్వాలు అల్లా వున్నప్పుడు, ఎవరూ మారనప్పుడు నువ్వేం చేస్తావు చెప్పు? మనమే మారదాం.'

జయలక్ష్మి భర్త ఉపదేశాన్ని గంభీరంగా వింది. అన్నిటికీ మనసులోనే బాధని అణిచిపెట్టుకుని మౌనంగా వుండిపోయింది.

తర్వాత జయలక్ష్మి పూర్తిగా మారిపోయింది. బజార్నించి తెచ్చిన కూరగాయలు, కిరాణా సరుకులు చిల్లుల బుట్టలో వేసి, కుళాయి దగ్గర కడిగేసుకుంటుంది. కొబ్బరికాయ కుళ్ళింది ఇచ్చినా అడగదు. పనమ్మాయి సరిగ్గా పనిచెయ్యకపోతే మెల్లగా చెబుతుంది. మానేస్తే తనే చేసుకుంటుంది. లేక, మరో అమ్మాయిని మరికొంచెం జీతం ఎక్కువిచ్చి పెట్టుకుంటుంది. పక్క జనేరటరు భయంకరమైన చప్పుడు చేస్తుంటే, ఆమె చెవుల్లో దూది పెట్టుకుంటుంది. ఇలా అన్ని విషయాల్లో రాజీ పడి నిర్లిప్తంగా బతికేస్తోంది జయలక్ష్మి. ఒకప్పుడు కూతురు రమ్య మమ్మీ అని పిలిస్తే బాధ పడేది. ఇప్పుడు అమెరికా వెళిపోయిన రమ్య కూతురు తనని ఫోనులో గ్రానీ అని పిలిస్తే సంతోషంగా సమాధానమిస్తుంది.

అమెరికాలో వున్న కూతురికి పచ్చళ్ళు, బట్టలు, తెలిసున్న పెద్ద స్వీటుషాపులో రమ్యకిష్టమని జీడిపప్పు పాకం, మరికొన్ని స్వీట్లు కొంది. తీరా కూతురి దగ్గరకి పంపాక, జీడిపప్పు పాకం రాలేదంది. తానే పొరపాటు పడిందేమో,

తీసుకోలేదేమో అనుకుంది.  తరవాత తెలిసింది, ఆ షాపువాడు తీసుకున్న సరుకులన్నిటికీ డబ్బు లెక్కవేసి, ఒక స్వీటుపేకెట్టు నొక్కేస్తున్నాడని.  ఇల్లా అందరూ గొడవ చెయ్యడం మొదలు పెట్టారు.

ఇప్పుడు జయలక్ష్మి గయ్యాళి కాదు.  ఒకప్పుడు యదార్థం మాట్లాడి అందరికీ విరోధి అయిన జయలక్ష్మి ఇప్పుడు యదార్థాన్ని కప్పిపుచ్చి, మనసుని జోకొట్టుకుని, ఎవరేమన్నా పైకి ఏమీ మాట్లాడలేని ఒక అమాయకురాలు.  ఇప్పుడు జయలక్ష్మి చాలా మంచిది, ఉత్తమురాలు!!

❖❖❖❖❖

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

❖❖❖❖❖




**దీపావళి శుభాకాంక్షలు**

# తెలుగు బడి

- శ్రీ మల్లికార్జున రావు రాచకొండ, సిడ్నీ

మన తెలుగు బడుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, వాలంటీర్ల సంఖ్య కూడా గత మూడు సంవత్సరాలుగా పెరుగుతూ ఉన్నాయి.  రానున్న కాలంలో ఇవి ఇంకా పెరుగుగుతాయని మా అంచనా.

మన తెలుగు బడులు పరిమాణంలో చిన్నవైనా, వాటిని నడిపే విధానంలో NSW School నిబంధనలను అన్నిటిని పాటించాలి. దానికి తగ్గట్టుగా Administration యంత్రాంగం జరపాలి. ప్రస్తుతం మన బడులు నడిపే కార్యనిర్వహణ ఎలా ఉందో ఈ కింది చిత్రం చూపుతుంది.




ఈ యంత్రాంగం రాను రాను నడపడం సులువు చెయ్యడానికి technology ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే పిల్లలు main stream schools లో Google Classroom వంటి నూతన పద్ధతుల ద్వారా పాఠాలు బాగా నేర్చుకుంటున్నారు. వాళ్ళకి అలవాటైన విధంగా తెలుగు బడులలో కూడా అటువంటి వాతావరణం ఉంటే తెలుగును కూడా ఆసక్తితో నేర్చుకుంటారు.

Administration సునాయాసం చెయ్యడం, classrooms లో technology ఉపయోగదానికి తగిన విధంగా పాఠాలు తయారు చెయ్యడం అనే లక్ష్యాలతో తెలుగు బడి technology ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. Administration పరంగా పైన చూపిన చాలా విభాగాల్లో పని సునాయాసం చెయ్యగలదు. ఉదాహరణకి:

1. తల్లిదండ్రులు పిల్లలని online లో నమోదు చేసుకోగలగటం
2. విద్యార్థుల వివరాలు సేకరించి, ఆయా తెలుగు బడులకు/తరగతులకు వారిని కేటాయించడం

3. Teachers విద్యార్థుల attendance రికార్డు చేయటం
4. విద్యార్థుల / టీచర్స్ వివరాలతో funding కి దరఖాస్తులు పెట్టడం
5. Teachers ని అవసారాన్ని బట్టి training కి పంపడం
6. DoE వారి Educational Officers తనిఖీకి వచ్చినపుడు school records అందుబాటులో ఉండడం
7. Teachers-Parents మధ్య communication ఇంకా మెరుగుపడడం

ఇలా అనేక ఉపయోగాలు ఉన్నాయి.

Classrooms లో technology ఉపయోగిస్తూ చెప్పడానికి వీలుగా పాఠాలు తయారుచేయడం, homework గా online లో పాఠాలు అందించడం ఎంతో అవసరం. ఇప్పటికే QUIZLET అనే app లో అనేక పాఠాలు తయారు చేసాము. దీనిని Google Classrooms కి అనుసంధానం చేయాలని తెలుగు బడి యోచన. దీనివల్ల

1. అన్ని బడులలో ప్రతి క్లాస్ కి ఒకే విధమైన పాఠ్య లక్ష్యాలతో ఒకే విధమైన (Day-to-day) lesson planning
2. మన Teachers అందరూ పనిచేసే professionals. వారి time ఎంతో విలువైనది. Lesson plans వంటివి వారి సమయాన్ని ఎంతో ఆదా చేస్తాయి
3. పాఠాలు ఆకర్షణీయంగా ఉండి పిల్లలు శ్రద్ధగా నేర్చుకుంటారు
4. Homework కూడా teachers కి సకాలంలో అందుతుంది
5. Parents వారి పిల్లల పురోగతిని online లో చూసుకోగలుగుతారు

ఇలా అనేక ఉపయోగాలు ఉన్నాయి.

ఇటువంటి projects కి funds ఎంతో అవసరం. NSW Department of Education మనకి Special Project Grant ని మనకి అందించారు. అలాగే corporate funding opportunities ని వెతకగా WestConnext - Sydney Motorway Corporation వారి దగ్గర ఒక అవకాశం దొరికింది. వారు మన Technology in Classrooms project కి funds ఇచ్చారు.

సహాయాల ఆధారంగా పై రెండు projects మొదలు పెట్టాము.

మీకు తెలిసినట్లుగా మన అసోసియేషన్ తెలుగు బదులను ఉచితంగా నడుపుతోంది. Teachers/ volunteers స్వచ్ఛందంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం 130 మండి విద్యార్థులు ఉన్నారు. వారికి కావలసిన పుస్తకాలు మన అసోసియేషన్ ఇక్కడే అచ్చు వేయిస్తోంది.. ఇదే కాక అనేకవిధాల ఆర్థిక సహాయం మరియు సాంకేతిక సహాయం అందిస్తోంది. పిల్లలకి ఉగాది, దీపావళి వంటి పండుగల్లో పాల్గొనే అవకాశం

కలిగిస్తోంది. పిల్లలకై ప్రత్యేకంగా గణేష బొమ్మలు చెయ్యడం, బడి annual day/picnic వంటి కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తోంది.

తెలుగు బడి మన భావి తరాలకు తెలుగు భాషను, సాంప్రదాయాలని అందించే బృహత్తర కార్యక్రమం. దీనికి మనందరం నడుము కట్టాలి. ఇటువంటి కార్యక్రమానికి funds కావాలన్నది విదితమే! దానికి ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సాయం చెయ్యాలని మా విజ్ఞప్తి.

**మల్లికార్జున రావు రాచకొండ**

**email: school.sydneytelugu@gmail.com**

*Telugu Association Inc., Sydney acknowledges the generous sponsorship support for the*

***Development of Telugu Study Material for K-6** project of*

NSW GOVERNMENT | Education

*Telugu Association Inc., Sydney acknowledges the generous sponsorship support for the* ***Technology in Classrooms** project of*

Sydney Motorway Corporation | WestConnex

❖❖❖❖❖

Belhaven Manor

a function lounge

82 Station Street,
Wentworthville-2145

Ph : 02 9631 9000
M : 0415 129 999, 0403 437 683

e-mail : YourBelhaven@gmail.com
web : www.belhavenmanor.com.au

❖❖❖❖❖

# తెలుగు బడి

# Telugu Badi

## తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School.

| We provide: | |
|---|---|
| ➢ Caring teachers<br>➢ Personal attention | ➢ Attractive learning activities<br>➢ Outcomes based teaching |

**A great opportunity for your child to learn Telugu.**

**Enrol in your nearest school today for 2019 starting on Sun, 3-Feb-2019.**

| Our Schools: | | |
|---|---|---|
| | Strathfield South PS | Eastwood PS |
| | Hambledon PS (Quakers Hill) | Hornsby South PS |
| | Darcy Rd PS (Wentworthville) | Holsworthy PS |

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org

# బతుకమ్మా

- శ్రీ శంకర్ చెలమల్ల, సిడ్ని



ఫేస్ బుక్ ను తెరిచి చూస్తే నీ చిత్రమే బతుకమ్మా

వాట్సప్ప్ ని తట్టి చూస్తే నీ పాటలే బతుకమ్మా

ట్విట్టర్ లో కూత వింటే అది నీదే బతుకమ్మా

ప్రింట్ పేపర్ టీవీ చూస్తే నీ చరిత్రే బతుకమ్మా

గుండె లోకి తొంగి చూస్తే నిండా నువ్వే బతుకమ్మా

బతుకమ్మా బతుకమ్మా - బంగారు బతుకమ్మా

మా సిడ్నీ బతుకమ్మా - ఆస్ట్రేలియా బతుకమ్మా || ఫేస్ బుక్ ||

1) రింగ్ టోన్ లో ట్రింగులు వింటే నీ బీటే నే బతుకమ్మా

సెల్ ఫోన్ లో ఫీడ్ ను చూస్తే నీ వేగమే బతుకమ్మా

మెస్సెంజెర్ ల మతలబు చూస్తే నీ ఫర్మానమే బతుకమ్మా

యాహూ లోన లేఖలు చదివితే నీ సమాచారమే బతుకమ్మా

బతుకమ్మా బతుకమ్మా - బంగారు బతుకమ్మా

మా సిడ్నీ బతుకమ్మా - ఆస్ట్రేలియా బతుకమ్మా || ఫేస్ బుక్ ||

2) జాలరి వేసిన నెట్ లో చూస్తే నీ పూలెనే బతుకమ్మా

ఇంటర్ నెట్ లో గూగుల్ చేస్తే నీ తేజమే బతుకమ్మా

ఇన్స్టాగ్రాము ల కెళ్ళి చూస్తే నీ ఉనికేనే బతుకమ్మా

ప్రింటరెస్ట్ ల పరికించితే నీ దృశ్యములే బతుకమ్మా

బతుకమ్మా బతుకమ్మా - బంగారు బతుకమ్మా

మా సిడ్నీ బతుకమ్మా - ఆస్ట్రేలియా బతుకమ్మా || ఫేస్ బుక్ ||

3) రాతల కూతల ఆటల పాటల రాగానివే బతుకమ్మా

మా అందం చందం సంబంధాల అనురాగానివే బతుకమ్మా

డిజిటల్ మెరుపుల ధరణి మొత్తమున దివ్యత్వానివే బతుకమ్మా

మా ప్రగతి పథాన రేపటి తరం కు ఆశల కొండవు బతుకమ్మా

బతుకమ్మా బతుకమ్మా - బంగారు బతుకమ్మా

మా సిడ్నీ బతుకమ్మా - ఆస్ట్రేలియా బతుకమ్మా || ఫేస్ బుక్ ||

4) పాడ్యమి నుండీ అష్టమి వరకు ప్రతీ రోజూ బతుకమ్మా

సేవించెదము పూజించెదము ఓ యమ్మా బతుకమ్మా

రాత్రి పగలు, సుఖము దుఃఖము నీ స్పృహలోనే బతుకమ్మా

ఏడాదంతా ఎక్కడేమయినా - నీ సోయేనే బతుకమ్మా

బతుకమ్మా బతుకమ్మా - బంగారు బతుకమ్మా

మా సిడ్నీ బతుకమ్మా - ఆస్ట్రేలియా బతుకమ్మా || ఫేస్ బుక్ ||

5) ఏటేటా నీ పండుగను - ఘనముగాను చేస్తాము

తీరొక్క పూలతోటి - పేర్చి నిన్ను పూజింతుము

భక్తి శ్రద్ధలతోటి - కలిసి నిన్ను సేవింతుము

ఆట పాటలతోటి - ఆమ్మా నిన్ను కొలుతుము

స్నేహాభినందనలు - రాగాభి వందనాలు

నైవేద్యం వాయనాలు - నగు మోము గాయనములు

మా పూజలు అందుకో బతుకమ్మా - మమ్ము దీవించుమో బతుకమ్మా

కరువులు కష్టాలు బాపి బతుకమ్మా - మాకండగ వుండమ్మా బతుకమ్మా

# Inferiority to Self Confidence

- శ్రీ అమరనాథ్ జగర్లపూడి- కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, హైద్రాబాద్ -9849545257



మానవ జీవన అభివృద్ధి సోపానాలకు ఆత్మవిశ్వాసమే పునాది. ఆత్మవిశ్వాసం కొరవడిన జీవితం సంక్లిష్టంగా, బరువుగా నడుస్తుంది. ఇది కేవలం విద్యార్థులకో యువతకో పరిమితమైనది కాదు సమస్త మానవాళికి ఇది ఆవశ్యకమైనది. మనపై మనకున్న నమ్మకమే మనల్ని జీవిత వైకుంఠపాళి లో పరమపద సోఫానాన్ని అధిరోహింప చేస్తోంది. వైకుంఠపాళి లో క్రిందకు లాగే పాములే కాదు పైకి చేర్చే నిచ్చెనలు కూడా వుంటాయని అవగాహన మనలో ఉన్నంత వరకు ఆత్మన్యూనతా (Inferiority) తో కాదు ఆత్మవిశ్వాసం (Self Confidence) తో మన అభివృద్ధికి విఘాతం కలిగించే ఏ విషయాన్నైనా ధైర్యంతో ఎదుర్కోగలం!

జీవన గమనంలో సామాజికంగా,సాంఘికంగా,సాంకేతికంగా జరిగే మార్పులు అనుక్షణం మన ముందు అనేకానేక కొత్త కొత్త సవాళ్ళను తెస్తుంటాయి. దాదాపు రెండు దశాబ్దాలుగా జరుగుతున్న సాంకేతిక పెను తుఫాన్లు మనిషికి మనిషికి మధ్య భౌతికంగా దూరాన్ని పెంచివేస్తోంది. నిజంగానే ఈ పరిణామాలు మానవ సంబంధాలపై తీవ్రమైన ప్రభావాలు చూపటమే కాక విషయాన్ని కొంత పరిణితితో అర్థం చేసుకునే సరికే జరగవలసిన నష్టం జరిగిపోతోంది. దీనికి ప్రధానంగా కొరవడింది మానసిక భరోసా! దీని పర్యవసానమే ఆత్మన్యూనతా (Inferiority Complexities) భావనలు. మనిషికి దగ్గరగా వున్నా మాటకు దూరమై మనిషికి మనిషే అండ అనేది ఎండమావిగా మారి, మనిషి మానసిక పరిస్థితులపై తీవ్రమైన ప్రభావం చూపిస్తోంది. ఒక చిన్న కుటుంబంలో భౌతికంగా నలుగురి మధ్య నాలుగు ప్రపంచాలు (పెను దూరాలు) ఇక సామాజిక సంఘ జీవనంలో ఇవే పరిస్థితులు కొనసాగుతూ మనిషిపై మనిషికి భరోసా కొరవడి నేను చేయగలనా? నేను సాధించగలనా? నేను అనుకున్న ఫలితాలు పొందగలనా? లాంటి ఆత్మన్యూనతా భావనలు పెరుగుతూ ఆత్మావిశ్వాసం స్థానంలో పిరికితనం ప్రవేశిస్తోంది. దీని పర్యవసానమే ఆత్మహత్యల సంఖ్యలు దిన దినం పెరిగిపోవటం మన కళ్ళ ముందరున్న సజీవ సాక్ష్యాలు.

సమాజంలో మనకు మనం ఎదిగే అవకాశాలు ఎప్పుడు సజీవంగానే ఉంటాయి వాటిని ఉపయోగించుకొనే మేధస్సు(Intellegency) (సంయనం,(Patiency) ప్రతిభ (Skill) మనం పెంచుకోవాల్సి ఉంటుంది.ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు ఖచ్చితంగా ఎల్లప్పుడూ మనసులో మననం చేసికోవాలి. మనలోని అనుకూలతలు (Positivies) మనలోని ప్రతికూలతలు (Negetivies) మనకే బాగా తెలుసు. అందుకే ప్రధానంగా మనల్ని మనం అర్థం చేసుకుంటే ప్రతి అవరోధంలో (Failure) ఆత్మన్యూనతకు లోను కాకుండా సమస్యను ఆత్మావిశ్వాసంతో ఎదుర్కొంటూ పడిన ప్రతిసారి పట్టుదలతో పైకి లేచి అడుగు ముందుకు కదపవచ్చు. అందుకే **జీవితంలో ఓటమి అనేది పుస్తకంలో చివరి పేజీ కాదు విజయం అనేది మొదటి పేజీ కాదు. మధ్యలో ఇంకా చాలా పేజీలుంటాయి మనల్ని మనం నిరూపించుకోవటానికి.**

ఆత్మన్యూనత భావన (Inferiority Complexity) అనేది అజ్ఞానం కాదు,నగుబాటు అంతకంటే కాదు. కొన్ని కొన్ని సందర్భాలలో జీవితంలో ఎదుర్కొన్నచిన్న చిన్న అపజయాలే మానసికంగా మనల్ని భయాందోళనలకు గురిచేస్తుంది. ప్రతి

ఒక్కరికి స్ఫూర్తి కలిగించే ఒక ఉదాహరణ " **జెస్సికా కాక్స్ ప్రపంచంలోనే మొట్టమొదటి లైసెన్స్ పొందిన విమాన పైలట్ అలాగే అమెరికన్ టైక్వాండో అసోసియేషన్లో తొలిసారిగా బ్లాక్ బెల్ట్ పొందిన మహిళ. అమెరికాలో జన్మించిన ఈమె అరుదైన జన్మ లోపం వలన చేతులు లేకుండా జన్మించింది. ఆత్మన్యూనతతో కాకుండా ఆత్మావిశ్వాసం తో అంగ వైకల్యాన్ని సైతం జయించి ప్రపంచంలోనే ఎందరికో ఆదర్శంగా నిలబడింది.మనలోని సామర్థ్యాలు మనం గుర్తిస్తూ నిరంతర సాధనతో ప్రయత్నిస్తే ఆత్మన్యూనతే బెదిరి ఆమ్మో అనాల్సిందే!"**

ఎందుకంటేఆత్మన్యూనతా భావనలను చాలా సులువుగా ఎదుర్కోవచ్చు దానికి కల్లా కావలసింది మనం పట్టుదలతో కొనసాగించే మన ప్రయత్నాలే మన భవిష్యత్ విజయాలకు గీటురాయిగా నిలుస్తాయనటంలో ఏమీ సందేహంలేదు! సామాజిక,సాంకేతిక మార్పులు సర్వసాధారణమైన విషయం. కాలానుగుణంగా జరిగే ఈ మార్పులను సహేతుకంగా అర్థం చేసుకుంటూ విచక్షణతో వాటిలోని ప్రతికూలతలను (Negativies) ప్రక్కన పెట్టి వాటిలోని అనుకూలతలను (Positivies) పట్టుకొని ఫలితాలను సాధించాలి.

ఈ విషయంలో ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన ప్రధాన విషయం దేనికి పనికిరావు అని అనిపించుకున్నవారు ప్రపంచంలో చరిత్ర సృష్టించిన సందర్భాలు అనేకానేకం! ఏవీ లేవనుకున్నవారు విద్యాపరంగా, సంపదల పరంగా, అధికారాల పరంగా పేరుప్రఖ్యాతులు సాధించిన సందర్భాలు చరిత్రలో కోకోల్లలు. అంగవైకల్యంతో వున్న మహిళా ఒక అద్భుత నాట్యకళాకారిణి కావచ్చు, అంధుడైన ఓ వ్యక్తి ఒక అద్భుత గాయకుడు కావచ్చు, ఒక ఆటో రిక్షా డ్రైవర్ కూతురు C.A లో ఆల్ ఇండియా ఫస్ట్ రావచ్చు,ఒక సాధారణ రైతు కూలి కుటుంబంలోని కరీంనగర్ మహిళ ఒక అమెరికన్ సాఫ్ట్ వేర్ కంపెనీ లో CEO కావచ్చు,ఒక బస్సు కండక్టర్ కొడుకు IPS కావచ్చు, ప్రజలకు చేరువుగా ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజా శ్రేయస్సే పరమావధి గా అత్యున్నత స్థానాల్ని అధిరోహించిన మహిళా IAS లు కావచ్చు, కేవలం 9 నెలల కాలం లో రాజకీయ పార్టీ స్థాపన ముఖ్యమంత్రి అయినా N.T.R.కావచ్చు, అకుంఠిత దీక్ష,పట్టువదల, శ్రమ, వీడని ప్రయత్నంతో కొత్త రాష్ట్రం సాధించి ముఖ్య మంత్రి అయినా K.C.R లాంటి వారు కావచ్చు అందుకే ఈ విజయాల వెనుక వున్నది ఒకే ఒక మహిమాన్విత శక్తి కృషి, శ్రమ,పట్టుదల,వీడని ప్రయత్నాలు.అందుకే శాశ్వత విజయాలకు, శాశ్వత అపజయాలకు మానవ నిఘంటువులో స్థానమే లేదు! మన కళ్ళ ముందరున్న ఈ ఉదాహరణలే మన ఆత్మవిశ్వాసానికి పునాదులుగా మారాలి.

విషయం చదవటానికి, వినటానికి బాగానే ఉంటుంది మరి దీని కోసం ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇతరత్రా ఎవరి సహకారాలతో ఏమేమి జరగాలి అనేది కూడా అత్యవసరమైనవే ! అందుకే వాటిని కూడా ఒకసారి పరిశీలిద్దాం!

## ఆత్మనూన్యతను (Inferiority)ఎలా ఎదుర్కొందాం?

- **మొట్టమొదటగా ఇతరులతో పోల్చుకొని మిమ్మల్ని మీరు తక్కువగా అంచనా వేసికోవద్దు! ఎందుకంటె మీకున్న మేధస్సుతోనే మీరు అనుకున్న గమ్యాన్ని అవలీలగా చేరగలరు'**
- **విజయానికి కారణాలెన్నో అపజయానికి కారణాలన్ని ఉంటాయి. ఆత్మపరిశీలన ద్వారా తప్పొప్పులను సమీక్షించుకుంటే విజయం మన వెనకే నిలబడుతుంది**

- ఎట్టి పరిస్థితులలో కూడా ఊహల్లో అంచనాలు వేయద్దు. ఆచరణలోనే చేసే పనిని పరిశీలించుకుంటూ అడుగు ముందుకు కదపాలి
- చేయగలనా? లేదా? అనే ఊగిసలాటతో పనిని ప్రారంభం చేయవద్దు ఇటువంటి అనుమానాలతో చేసే పనిలో సహజంగానే తప్పులు దొర్లే అవకాశముంటుంది. ఇక్కడ చేసే పని పట్ల మన అవగాహనే మనల్ని ముందుకు నడిపిస్తుందనేది బలంగా నమ్మండి!
- ఏదైనా పనిలో సమస్యలు ఎదురైనప్పుడు కంగారుతో కుంగకుండా పనికి సంబంధించి అవగాహన ఉన్న అనుభవజ్ఞుల సలహాలు తీసుకోవటం చాలా అవసరమైన విషయం.
- మన అని అనుకునే వారితో మనం చేస్తున్న పనికి సంబంధించిన భావాలు పంచటం ద్వారా ఒక్కోసారి క్లిష్టమైన సమస్యలకు కూడా పరిష్కారాలు దొరుకుతాయి.
- సాంకేతిక పరిజ్ఞానాన్ని(సెల్ ఫోన్స్ ,ఇంటెర్నెట్స్) అవసరమైన మేరకే వాడండి. మితిమీరిన వాడకం మానసిక దౌర్బల్యానికి దారి తీస్తుంది.
- మనతో ఉన్నవారి విజయాలను చూసి మనం అలా సాంధించగలమా! అనే కంగారు ,భయాలకు లోను కావద్దు ఆ విజయాల వెనక వున్న కృషిని ఆదర్శంగా తీసుకొని మన ప్రయత్నాలను ఆచరణలో పెట్టాలి.
- ఎప్పుడైనా అపజయం ఎదురైనప్పుడు ఆమ్మో ఇంకేముంది అంతా అయిపోయిందనే కుంగుబాటు అవసరం లేదుమనం తిరిగి సాధించే విజయానికి మరో తలుపు తెరిచే ఉంటుందని తెలిసికోండి.
- గతంలో ఏమైనా అపజయాలను ఎదుర్కొని ఉంటే అనుక్షణం వాటినే తలుచుకుంటూ సమయాన్ని,శక్తిని వృధా చేయకండి. మనలో వున్నా సానుకూల (Positivities) అంశాల ద్వారా అనుకున్న గమ్యాన్ని ఏ విధంగా చేరగలమో ఆలోచించండి.
- సమాజంలో పేరు గాంచిన వ్యక్తులు,సంఘటనలు అధ్యయనం చేయటం ద్వారా మనలో కలిగే స్ఫూర్తి మనలో ఆత్మవిశ్వాసపు ఛాయల ను మెరుగుపరుస్తాయి.

## మనలో ఆత్మస్థయిర్యం పెంచే అంశాలు ఇలా జరగాలి!

**కుటుంబసభ్యుల పాత్ర:-** కుటుంబ వాతావరణంలో ఖచ్చితమైన మార్పులు రావాలి. ప్రతిరోజు కొంత సమయం పిల్లలతో గడిపే పరిస్థితులు మెరుగవాలి. వారి మనోభావాలు అర్థం చేసుకుంటూ వారితో గడిపే సమయంలో వారికి బతుకు భరోసా కలిగించే విషయాలను చెప్పటం చాలా అవసరం. భవిష్యత్ లో ఎదుర్కొనే ఏ విషయం పట్లనైనా వారికిది ఆలంబనగా ఉంటుంది.

**విద్యాసంస్థల పాత్ర:-**

విద్యార్థులను మార్కుల మరబొమ్మలుగా, మనీ విలువలకు ప్రతిరూపాలుగా కాకుండా పాఠ్యాంశాలుతో పాటుగా మానసిక పరిణితిని పెంచే జీవితాలనే పాఠాలుగా బోధించాలి. దీనివలన మంచి చెడుల పట్ల విచక్షణ కచ్చితంగా విద్యార్థులలో పెరుగుతుంది. ప్రతి ఉపాధ్యాయుడు నేటి విద్యావ్యవస్థలో దీనికై కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది .

**సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో జాగ్రత్తలు:-**

**సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో ( Social net works- వాట్స్ ఆప్, ఫేస్ బుక్, యూ ట్యూబ్, చాట్టింగ్స్ మెసేజస్ వగైరా) వినియోగించే ప్రతి ఒక్కరూ సంచలనాలను సృష్టించాలనుకోకుండా సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో సంయమనంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. మానసిక భయాందోళనలకు మరియు అనుమానాలకు దారితీసే ఏ విషయాల నైనా ఇతరులతో షేర్ చేయవద్దు. దీనివలన ఒక్కొక్కసారి వినోదమనేది విషాదంతో ముగుస్తుంది.**

**ప్రభుత్వ బాధ్యతలు:-** **ప్రభుత్వరంగంలో మరియు ప్రైవేటురంగాలలో ఒత్తిడికి గురిచేస్తూ మార్కులే పరమావధిగా సాగే విద్యావిధానాలపై ఖచ్చితమైన పర్యవేక్షన అత్యంత అవసరం.అదేవిధంగా మారుతున్న కాలానికి తగ్గట్టుగా మారుతున్న సామాజిక, సాంఘిక అంశాలపైన కనీసం వారానికి ఒక రోజైనా కొన్ని గంటల సమయం వీటికోసం కేటాయించే చట్టాన్ని అమలుచేయాలి. అవసరమైతే ఉపాధ్యాయులకే వీటిపైనా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. నిజంగా ఇది మంచి పరిణామాలకు దారితీస్తుంది!**

**సామాజిక మాధ్యమాల బాధ్యత:-** **అనవసర పోటీ తత్వాలు,అసూయ ద్వేషాలు మరియు మానసిక స్థితిగతులను ఆవేశాలకు,భయాలకు,ఆందోళనలకు గురి చేసే కార్యక్రమాలకు వ్యతిరేకంగా పత్రికారంగాలు మరియు టి.వి మాధ్యమాలు శ్రద్ద తీసుకోవాలి.**

సైకాలజిస్టుల బాధ్యత:-

**వేగంగా మారుతున్న సామాజిక ,సాంఘీక అంశాలను హేతుబద్దంగా అర్థంచేసుకుని ఆత్మనూన్యతా భావాల నుండి ఆత్మవిశ్వాసాల వైపు అడుగులు వేయించాల్సిన బాధ్యత సైకాలజిస్టులపైనా ఎంతైనా వుంది. విద్యావ్యవస్థల యాజమాన్యాల సహకారంతో ఈ విషయాలపై అవగాహనా సదస్సులు నిర్వహించటం ఎంతైనా అవసరం.**

**ఇక** **మనకు స్పూర్తిగా ఒక మంచి మాట "మనిషి సామాన్యుడైనా తన అసమాన ప్రతిభ, కృషి,పట్టుదలతో ఎదగగలడనేది అక్షర సత్యం. అందుకే ఆత్మనూన్యతలనే చీకట్ల నుంచి ఆత్మవిశ్వాసమనే వెలుగు రేఖలలోకి అడుగుపెట్టి మానవుడే మహనీయుడనేది నిరూపణ చేయగలగటమే మన ముందున్న తక్షణ కర్తవ్యమ్"!**

❖❖❖❖❖








❖❖❖❖❖

# Majestic Event

శ్రీ గిరిధర్ తిరుమలై - సిడ్నీ

Global Organisation for Divinity ( G.O.D ) ఒక spiritual సంస్థ. భారత సంస్కృతీ, పురాణాలు , యావత్ ప్రపంచ లో శాంతి , భద్రతా నెలకొల్పటానికి ఎన్నెన్నో కార్యక్రామాలు ఈ సంస్థ చేపట్టుతూ ఉంటుంది. మన సిడ్నీ మహానగరం లో ఈ సంస్థ ప్రతి ఏటా అన్ని ముఖ్యమైన పండుగలను ఏంతో శ్రద్ధా భక్తులతో జరుపు కొంటూ వస్తూంది. వ్యాఖ్యానాలు మాత్రమే కాకుండా మంచి మంచి డ్రామాలా ద్వారా కూడా మన సంస్కృతిని సిడ్నీ పుర జనులకు అందజేస్తూ వుంది. G.O.D సంస్థ సిడ్నీ మాత్రమే కాకుండా, మెల్బోర్న్, బ్రిస్బేన్ నగరాలలో కూడా ఉంటూ మన భారత సాంప్రదాయాన్ని యావద్ ప్రపంచానికి చూపుతూవుంది. HQ చెన్నై ఉన్నప్పటికీ స్థానిక కళాకారులతో ఎన్నెనో మంచి మంచి cultural కార్యక్రమాలను మన ముందు తీసుకొస్తూవుంది.

ఇది వారు భక్త మీరా, గాంధీ లాంటి ఏంటో మంచి thematic కార్యక్రమాలను అందించి అందరినీ మరో ప్రపంచానికి తీసుకెళ్లిందన్న డంలో సందేహం లేదు.

ఈ ఏడాది న October 6 వ తారీఖున, మన స్థానిక దుర్గ గుడి (Regents Park) auditorium లో పెద్ద ఎత్తున స్థానిక చిన్నారులతో 'Majestic Brundavanam' ఒక గొప్ప డ్రామా మనకందించారు. ఆ చిన్నారులందరు 4 years to 16 years age group లో ఉంటూ ఏంతో మధురంగా మనల్నదరిని ఆ కృష్ణుడి ప్రపంచానికి తీసుకెళ్లారు - మనలనందరిని ఆ బృందావనం కు తీసుకుపోవడమే కాకుండా, ఆ కృష్ణుడి, ఆ చెలికత్తెల జీవితాలు, తల్లి యశోద పడ్డ challenges, మరి మంచి మంచి Garbha నృత్యాలు కనులవిందుగా మన ముందు పెట్టారు.

అక్టోబర్ 6 వ తారీకు జరిగిన కార్యక్రమం గొప్పదనం ఇంతో-అంతో కాదండోయ్. నిజంగానే ఒక ప్రత్యేకమైన కార్యక్రమం. మన సిడ్నీ నగర చిన్నారులు, వారి తల్లి తండ్రులు ఒక majic create చేశారనడం లో అసలు సందేహం లేదు. You should have been present at the event on Oct 6th 2018, to understand what I am conveying. Major highlights చదవండి ఈ క్రింది dot points లలో

* అందాజు గ ఒక 25-30 చిన్నారులు ఈ Majestic Brundavanam dance-drama లో పాల్గొన్నారు.

* drama dialogues ఇంచుమించుగా 40 పేజీలు

* మన చిన్నారులు తమ తమ dialogues ఏంతో చక్కగా, ఏంతో accurate గ stage fear లేకుండా deliver చేశారు

* మధ్య మధ్య లో ఏంటో ముద్దుగా traditional dances, sequence తగ్గట్టు గ మధు రాతి మధురముగా చేశారు

* ఒక్కరు గాని ఏ ఒక్క step లో గాని, తమ dialogues ను తడమడ చెయ్యకుండా ఏంతో చక్కగా , dialogues ను ఏంతో సంతోషంగా, deliver చెయ్యడం, వారి వారి body language ద్వారా నే ప్రేక్షకులకు తెలిసిపోయింది

* ఈ కార్యక్రమానికి 6 నెలల పాటు ఎందరెందరో తమ తమ time & energy ధారా పోశారు - a wonderful effort

* ఎన్నెన్నో weekends పిల్లలు మరియు వారి తల్లి తండ్రులు rehearsals కు వచ్చి వారి వారి portions of dialogues బాగా అర్థం చేసుకొని, ఎన్నెన్నో take-retake sequneces చేశారు. అసలు, నిజం చెప్పాలంటే, ఈ take-retake sequneces కూడా ఏంటో మధురం గా వుండేది.

* Music మన స్థానిక కళాకారులే కాకుండా, 2 -3 పాటలు చెన్నై నుండి తెప్పించడమైంది.

* 98% of  డయలాగ్లు మన స్థానిక కళాకారులే వ్రాసారు.

* 500 కు పైగా నే audience ఈ డ్రామా ను తిలకించారు

ఏది ఏమైనా మన చిన్నారులలో ఎంత talent ఉందనేది ఇటువంటి కార్యక్రమాలకు వాచ్ చూస్తే మనకే ఆశ్చర్యమవుతుంది మరియు సంతోషం కూడా అవుతుంది.

A majestic achievement by our sydney kids under the able guidance from Seniors.
Keep watching GOD website for https://godivinity.org.au/ for pictures from this event.

❖❖❖❖❖







❖❖❖❖❖





❖❖❖❖❖




తెలుగు అసోసియేషన్ సిడ్నీ





# తెలుగు అసోసియేషన్, సిడ్నీ
# నవంబరు 2018

Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times in Australian Eastern Daylight Saving Time (AEDT)

## NOVEMBER 2018


Sri Vilambi Aasweeja Ba Astami to Kartika Ba Astami

Su – Suddha Ba – Bahula/Krishna Va – Varjyam
P – Purva U – Uttara R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs) & are applicable in NSW ACT VIC

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **Festivals & Holidays**<br>6 – Naraka Chaturdasi & Melbourne Cup (VIC)<br>7 – Deepavali<br>11- Nagula Chavithi<br>22 – Kartika Poornima | **4**<br>Ba Ekadasi 8:41<br>Pubba 4:18<br>Va 11: 8 to 12:39 | **11**<br>Su Thadiya 3:35<br>Jyesta 3:28<br>Varjyam Nil | **18**<br>Su Dasami 18:55<br>P.Bhadra 22: 4<br>Va 2:52 to 4:37 | **25**<br>Ba Vidiya 12: 4<br>Mrugasira 18:56<br>Va 1:54 to 3:23 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **Sydney**<br>Sun Rise Set<br>1 5:56 19:21<br>8 5:49 19:28<br>15 5:44 19:35<br>22 5:41 19:41<br>29 5:38 19:48 | **5**<br>Ba Dwadasi 6:52<br>Uttara 3: 5<br>Va 11:10 to 12:43 | **12**<br>Su Chavithi 5:15<br>Moola 5:37<br>Va 3:53 to 5:37<br>Va 16:15 to 18: 1 | **19**<br>Su Ekadasi 19:55<br>U.Bhadra 23:27<br>Va 8:13 to 9:54 | **26**<br>Ba Thadiya 9:29<br>Arudra 17: 3<br>Va 2:40 to 4: 9 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **Melbourne**<br>Sun Rise Set<br>1 6:14 19:53<br>8 6:07 20:01<br>15 6:01 20:08<br>22 5:56 20:16<br>29 5:53 20:23 | **6**<br>Ba Triodasi 5:13<br>Hasta 2:11<br>Va 9:56 to 11:29 | **13**<br>Su Panchami 7:19<br>P.Ashadha 8:11<br>Va 17:10 to 18:57 | **20**<br>Su Dwadasi 20:12<br>Revathi Full<br>Va 11:45 to 13:24 | **27**<br>Ba Chavithi 7: 0<br>Punarvasu 15:19<br>Va 4:11 to 5:40<br>Va 22:45 to 0:14 |
| **WED**<br>R - 12:00 to 13:30 | | **7**<br>Ba Chaturdasi 3:51<br>Chitra 1:26<br>Va 6:57 to 8:31 | **14**<br>Su Shasti 9:51<br>U.Ashadha 11: 7<br>Va 15:39 to 17:28 | **21**<br>Su Triodasi 19:33<br>Revathi 0: 4<br>Va 20: 6 to 21:42 | **28**<br>Ba Panchami 4:28<br>Pushyami 13:36<br>Varjyam Nil |
| **THU**<br>R - 13:30 to 15:00 | **1**<br>Ba Astami 14:34<br>Pushyami 8: 3<br>Va 20:10 to 21:41 | **●8** Kartikam<br>Ba Amavasya 2:58<br>Swathi 1: 4<br>Va 6:43 to 8:20 | **15**<br>Su Sapthami 12:32<br>Sravanam 14:19<br>Va 18:49 to 20:37 | **22**<br>Su Chaturdasi 18:25 Aswini 0: 6<br>Bharani 23:24<br>Va 9:25 to 10:59 | **29**<br>Ba Shasti 2:14<br>Aslesha 12: 4<br>Va 1:35 to 3: 5<br>Va 23:28 to 0:59 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **2**<br>Ba Navami 12:37<br>Aslesha 6:46<br>Va 18:10 to 19:41 | **9**<br>Su Padyami 2:35<br>Visakha 1:19<br>Va 5:27 to 7: 6 | **16**<br>Su Astami 15: 8<br>Dhanista 17:17<br>Varjyam Nil | **●23**<br>Su Poornima 16:40<br>Kruthika 22:11<br>Va 10:48 to 12:19 | **30**<br>Ba Sapthami 0:11<br>Ba Astami 22:21<br>Makha 10:52<br>Va 18:30 to 20: 2 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **3**<br>Ba Dasami 10:41<br>Makha 5:34<br>Va 13: 9 to 14:40 | **10**<br>Su Vidiya 2:47<br>Anuradha 2: 4<br>Va 8: 0 to 9:42 | **17**<br>Su Navami 17:17<br>Satabhisham 19:53<br>Va 1:16 to 3: 2 | **24**<br>Ba Padyami 14:26<br>Rohini 20:43<br>Va 13:13 to 14:43 | |

padma priye padmini padma haste padmalaye padma dalayathakshe |
vishnu priye vishnu manonukule twathpada padmam mayisannidhaswa ||


AVI
AUSTRALASIAN VAULTING INDUSTRIES
SAFE DEPOSIT BOXES
Largest & Most Secure Vault
In Western Sydney
Affordable (from$22pm) - Complimentary Insurance ($10k free)
Eyelock Biometrics - Unlimited Access - 10 years Experience
VISIT US FOR A TOUR OF THE VAULT
H145, 28 Lexington Dr
BELLA VISTA
02 8326 7907
www.avivaults.com.au


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au

WESTMEAD DOCTORS



Shop 6, Coles Complex
29-33 Darcy Road
WESTMEAD

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

ONSITE PATHOLOGY

CENTRAL EQUITY

Wishes You A Happy Diwali & A Healthy & Prosperous Year!

# MELBOURNE

## PROPERTY EXPO IN SYDNEY • 1 - 4 NOVEMBER

### RYDGES WORLD SQUARE HOTEL • 389 PITT ST

FOCUS MELBOURNE

**NEW RELEASE!**

**BRAND NEW INNER CITY APARTMENTS FOR SALE**

BUY DIRECT from AUSTRALIAN OWNED DEVELOPER



ARTIST IMPRESSION

**Prime Inner City Location**

In the heart of Melbourne's Arts precinct, walk to Melbourne CBD, Crown Entertainment Complex, Royal Botanic Gardens, Flinders Street Station, restaurants, cafés, trains, trams & more.

Exclusive resident facilities.

**Low Owners Corporation Fees (Strata Fees)**

**1 bed** from **$489,000***

**2 beds** from **$669,000***

**3 beds** from **$899,000***

## PLUS: MELBOURNE PROPERTY INFO SESSIONS

Free 45 minute Presentations • Up to 3 Sessions Daily • Limited Seats • **BOOKINGS ESSENTIAL**



*Photo taken at a recently completed Central Equity housing estate.*

**"How to buy, lease & manage a Melbourne property while living in NSW"**

- Melbourne, the capital of Victoria, has just reached 5 million people and is growing twice as fast as the rest of Australia.
- Why Victoria is the "Nation's Economic Powerhouse" with the highest annual economic growth rate of any state.
- How to buy with just 10% initial deposit and fixed price contract.
- 'One-stop-shop' property management services.

**Plus: Major Bank & Melbourne solicitor in Attendance!**

**PLUS:** Brand New Melbourne House & Land from **$448,000***

**Prices as at 29/10/2018, until sold.*

**BOOK: 1800 445 520**

Multilingual staff available, many Indian languages spoken

**melbournepropertyshow.com**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD-WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*